WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
Telangana
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం, 31 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 152
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

### సుప్రీం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,మే 30(సాక్ష్యం): నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం

మిగతా 2 లో..



## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

### నేవీ మౌనంగా ఉంటూనే శతృవుకు దడ పుట్టించింది
### ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

న్యూఢిల్లీ,మే 30(సాక్ష్యం): పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్

మిగతా 2 లో..



# ఊహించని రీతిలో పాక్‌ను దెబ్బకొట్టాం

## బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు
## వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
## స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం

- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం
- ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని వాగ్దానం చేసా
- వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ పీచమణిచాం
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ

కాన్పూర్,మే 30(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను

## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

### కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం
### పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం

న్యూఢిల్లీ,మే 30(సాక్ష్యం): ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి



# బీఆర్ఎస్ హయాంలో వెల్లువలా పెట్టుబడులు



- పదేండ్లలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కేటీఆర్
- లండన్‌లో బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సు

హైదరాబాద్,మే 30(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉ ద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉ పన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో



## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

### ఈటలతో హరీష్‌రావు రహస్య భేటీ
### కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
### కేసీఆర్ ఆదేశాలతోనే ఈటలతో హరీష్ భేటీ
### ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్,మే 30(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా!

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా?
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




న్యూఢిల్లీ,మే 30(సాక్ష్యం): భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు.

## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్దిదారులు

### వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే 30(సాక్ష్యం): ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యా యని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు..

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు
- హరీష్‌రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్

గజ్వెల్,మే 30(సాక్ష్యం): కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో



# పోటెత్తిన వరద

- జూరాలకు కొనసాగుతున్న వరద ఉద్ధృతి
- 5 గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల

హైదరాబద్,మే 30(సాక్ష్యం): జోగులాంబ గద్వాల జిల్లా జూరాల జలాశయానికి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 60వేల క్యూసెక్కులు ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండగా 5 గేట్లు ఎత్తి 38,824 క్యూసెక్కులు నీటిని శ్రీశైలానికి విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టుపూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత



## హామీలు అమలు చేయడం చేతకాని
# అసమర్థ సీఎం

- హిమాచల్ ప్రదేశ్‌లో విద్యుత్ ప్రాజెక్టు కడుతున్న రేవంత్
- 6,200 కోట్ల తో ప్రాజెక్టు నిర్మాణం!
- ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపాడు
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



హైదరాబద్,మే 30(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని అసమర్ధ రేవంత్ సర్కారు హిమాచల్ ప్రదేశ్ లో హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధం కావడంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు గుప్పించారు. అప్పులు పుట్టడం లేదని, తమను ఎవరు నమ్మడం లేదని ప్రతీ వేదిక మీద తన చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ కు 6,200 కోట్ల రూపాయలతో హిమాచల్ ప్రదేశ్ లో

# సంపాదకీయం

## తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్లది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ర్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామిర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పకొంటున్నారు..

## పోటెత్తిన వరద

మొదటిపేజీ తరువాయి..

నీటిమట్టం 317.470 మీటర్లు. పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు. జూరాల జలాశయంలో ప్రస్తుత నీటినిల్వ 7.627 టీఎంసీలు. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద 15 వేల క్యూసెక్కులు విడుదలు చేశారు.జూరాల కుడి కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. కుడి కాలువ గేట్లకు పూజలు చేసిన అనంతరం నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి వానలు ఎక్కువగా కురవడంతో జూరాలకు వరదనీరు వచ్చి చేరిందని, దీంతో కాలువలకు నీటిని విడుదల చేసుకుంటున్నామని అన్నారు. 18 ఏళ్ల తర్వాత ఎండాకాలంలో జూరాలకు వరదనీరు రావడం చాలా సంతోషకరమని అన్నారు. మరోవైపు వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా మారింది. బాలాసోర్‌కు 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిన వాయుగుండం.. పశ్చిమబెంగాల్- బంగ్లాదేశ్ మధ్య తీరం దాటనుంది. ఈ నేపథ్యంలోనే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో ఏపీలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారుతున్నందున, అది తుఫానుగా మారే అవకాశముందని వాతావరణ శాఖ భావిస్తోంది. గురువారం మే 29న ఉదయం 11:30 గంటలకు సాగర్ ద్వీపం-ఖేపుపారా మధ్య పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాలను డీప్ డిప్రెషన్ దాటిందని %×వీణ% పేర్కొంది. సాయంత్రం వరకు ఇది ఉత్తర-ఈశాన్య దిశగా కదిలి, ఆ తర్వాత క్రమంగా బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. వాయుగుండం ఫలితంగా తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కోల్‌కతాతో సహా బెంగాల్‌లోని అనేక జిల్లాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇక, ఇప్పటికే.. ఏపీలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు వాయుగుండం ప్రభావంతో.. మరో 24 గంటల్లో ఉత్తర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అల్లూరి జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రెండు రోజులపాటు భారీ వర్షాలతోపాటు.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీస్తాయని వెల్లడించింది. ఏపీలోని 10 జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. గోదావరి, వంశధార, నాగావళి నదీ తీర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. నైరుతి రుతుపవనాలు విస్తరణతో తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ పలు చోట్ల వర్షం పడింది. తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు రోజులుపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## హామీలు అమలు చేయడం చేతకాని అసమర్థ సీఎం

మొదటిపేజీ తరువాయి..

తెల్ల ఏనుగు లాంటి హైడల్ ప్రాజెక్టు నిర్మాణానికి టీజీ జెన్ కో ను రంగం లోకి దింపడం ఇంకో తుగ్లక్ చర్య తప్ప మరొకటి కాదన్నారు. హిమాచల్ లో హైడల్ ప్రాజెక్టు నిర్మాణ పనుల నుంచి మోసర్ బేర్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీ పారిపోయినా, ఎన్టీపీసీ లాంటి కేంద్ర ప్రభుత్వరంగ కంపెనీ 3 ఏండ్ల తర్వాత సాధ్యం కాదని వదిలేసిన 510 మెగావాట్ల ప్లాంట్ ని కట్టేందుకు టీజీ జెన్ కో ఒప్పందం ఎందుకు చేసుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాల కాలంలో ఒక్కరు కూడా కట్టేందుకు ముందు రాని ప్రాజెక్ట్ ను ఎందుకు నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టవలసి వస్తోందని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండానే తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం తో ఎంవోయు చేసుకొని అప్ ఫ్రంట్ ప్రీమియం కింద 26 కోట్ల రూపాయలు చెల్లించి మరో 26 కోట్ల రూపాయలు చెల్లించేందుకు సిద్ధపడడాన్ని బట్టి తెలంగాణ ప్రభుత్వం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెపుతున్న మాటలు ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికేనని తేలిపోయాయన్నారు. 2009లోనే మోసర్ బేర్ కంపెనీ 64 కోట్ల అప్ ఫ్రంట్ ప్రీమియం చెల్లించి హిమాచల్ ప్రదేశ్ లోని ప్రతిపాదిత సేలి, మియార్ లో హైడ్రో పవర్ ప్రాజెక్టులు కట్టాలని భావించింది. కానీ సాంకేతికంగా, ఆర్థికంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అనంతరం తాము చెల్లించిన 64 కోట్ల ప్రీమియంని హిమాచల్ ప్రభుత్వం తిరిగి ఇవ్వనందుకు గాను ఆ రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించింది. హిమాచల్ హైకోర్టు మోసర్ బేర్ కంపెనీకి వడ్డీతో సహా తీసుకున్న డబ్బును 2023 జనవరిలోనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఢిల్లీలోని హిమాచల్ భవన్ ను వేలం వేసి ఆ డబ్బుని కంపెనీకి చెల్లించాలని 2024 నవంబర్ లో హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 7 నెలలకు పైగా అత్యధికంగా మంచు కురిసే ప్రాంతంలో హైడ్రల్ పవర్ ప్రాజెక్ట్ సాధ్యం కాదని 2019లో ఒప్పందం చేసుకున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ కూడా చేతులు ఎత్తేసి ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. అలాంటి అనువు కాని ప్రాంతం లో 6,200 కోట్ల రూపాయల ప్రాథమిక అంచనాతో 510 మెగా వాట్ల హైడ్రల్ ప్రవర్ ప్రాజెక్టులకు ఎందుకు రేవంత్ రెడ్డి సర్కారు ఉబలాటపడుతుందో శ్వేతా పత్రం విడుదల చేయాలని భట్టి విక్రమార్క ను హరీష్ రావు డిమాండ్ చేశారు. ఫీజిబిలిటీ రిపోర్ట్లు, డీపీఆర్ లు లేకున్నా, జెన్ కో బోర్డు ఆమోదం లేకున్నా కూడా ఎంవోయూ చేసుకొని 26 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని, అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న గూడు పుఠాణి ఏందో గల్లీ కాంగ్రెస్ చెప్తుందా? ఢిల్లీ కాంగ్రెస్ చెప్తుందా? హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చెప్తుందా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని నిర్దిష్టమైన సమాచారం మా వద్ద ఉంది. త్వరలోనే కాంగ్రెస్ అవినీతి బండారాన్ని పూర్తి ఆధారాలతో బయటపెడతామని ప్రకటించారు.

## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

మొదటిపేజీ తరువాయి..

కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం.

ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

## ఊహించని రీతిలో పాక్‌ను దెబ్బకొట్టాం

మొదటిపేజీ తరువాయి..




గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే పాల్గొన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్



బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోదీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోదీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే విధానాన్ని తాము అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్ధమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

## ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్‌ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.

అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు- చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది. నీట్ పీజీ అనేది భారతదేశంలో వైద్య విద్యలో ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ప్రవేశ పరీక్ష. ఈ పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా అనేక వైద్య కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లను భర్తీ చేస్తారు. ఈ పరీక్షను ఎన్‌బీఈ నిర్వహిస్తుంది. దీని ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ర్యాంకులు, సీట్లు కేటాయించబడతాయి. ఈ ఏడాది, నీట్ పీజీ 2025 పరీక్షను జూన్ 15న నిర్వహించి, జులై 15న ఫలితాలు ప్రకటించాలని ఎన్‌బీఈ ప్రకటించింది..గతంలో నీట్ పీజీ 2024 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించారు. ఈ రెండు షిఫ్ట్‌లలో వేర్వేరు ప్రశ్నపత్రాలు ఉండడం వల్ల, ఒక షిఫ్ట్‌లోని ప్రశ్నలు సులభంగా, మరొక షిఫ్ట్‌లోని ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విభిన్న కఠినత స్థాయిలను సమతుల్యం చేయడానికి ఎన్‌బీఈ నార్మలైజేషన్ పద్ధతిని ఉపయోగించింది. అయినప్పటికీ, ఈ నార్మలైజేషన్ ప్రక్రియ పారదర్శకత లేకపోవడం, స్కోర్లలో అసమానతలు రావడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా, చాలా మంది విద్యార్థులు తమ ర్యాంకులు ఊహించిన దానికంటే తక్కువగా వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, నీట్ పీజీ 2025ను కూడా రెండు షిఫ్ట్‌లలో నిర్వహించాలన్న ఎన్‌బీఈ నిర్ణయాన్ని విద్యార్థులు, వైద్య సంఘాలు వ్యతిరేకించాయి8౯%కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించనున్న %చీబీజు%, ఫలితాలను జూలై 15లోపు విడుదల చేయనున్నట్లు తెలిపింది.

## 2.10 లక్షల మంది ఇందిరమ్మ లబ్ధిదారులు

మొదటిపేజీ తరువాయి..

అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాంఅని మంత్రి తెలిపారు.

## నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

మొదటిపేజీ తరువాయి..

నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా



చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో వెల్లువలా పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.




# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా!



మొదటిపేజీ తరువాయి..

పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పీవోకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పీవోకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు.కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

## ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
## బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
## మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,మే 30(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు.

దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.


**ఫారం నెం. URC-2**

**చాప్టర్ XXI లోని పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన [కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 374(b) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధికారం) నియమాలు, 2014 లోని నియమం 4(1) ప్రకారం]**

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, హైదరాబాద్‌లోని కంపెనీల రిజిస్ట్రార్‌కు "శ్రీ పవన్ ప్రసాద్ ఫుడ్స్" అనే భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 లోని చాప్టర్ XXI లోని పార్ట్ I కింద, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన ప్రైవేట్ కంపెనీగా నమోదు చేయవచ్చని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
2. ప్రతిపాదిత కంపెనీ ప్రధాన లక్ష్యాలు సుగంధ ద్రవ్యాల తయారీ, గ్రైండింగ్, పిండి మిల్లింగ్, మసాలా ఉత్పత్తులు, ఇన్‌స్టంట్ మిక్స్‌లు, ఊరగాయలు, దిగుమతి మరియు ఎగుమతులు, హోల్‌సేల్/రిటైల్ వ్యాపారం, అసోసియేషన్ మెమోరాండం మరియు ఆమోదించడానికి ప్రతిపాదించబడిన అసోసియేషన్ ఆర్టికల్స్ ప్రకారం నిర్వహించడం"
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ప్లాట్ నెం. 61, శ్రీ కృష్ణ నగర్ కాలనీ, కృపా కాంప్లెక్స్ వెనుక, నేరేడ్‌మెట్ రోడ్, మల్కాజ్‌గిరి-మేడ్చల్, తెలంగాణ, ఇండియా- 500056 వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం తెలిపే ఎవరైనా తమ అభ్యంతరాన్ని కంపెనీల రిజిస్ట్రార్, ROC CRC, IICA, మనేసర్, ప్లాట్ నెం. 6, 7 & 8, సెక్టార్-5, IMT మనేసర్, గుర్గావ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజుల్లోపు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది, దాని రిజిస్టర్డ్ కార్యాలయంలో కంపెనీకి ఒక కాపీని అందజేయవచ్చు.

తేది: 30-5-2025

ఎన్ శ్రీకల్
శ్రీ పావని ప్రసాద్ ఫుడ్స్
దరఖాస్తుదారు, హైదరాబాద్



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

2-52/88, సాయితేజ ఎన్‌క్లేవ్, ఇందిరా నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032, ల్యాండ్‌లైన్: 040-40179219, మొబైల్ నం.: 7625079155, Mail Id:gachi.bowli@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, నాంపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక/భౌతిక (ఏది వర్తిస్తుందో దాని గురించి ప్రస్తావించండి) స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **16-06-2025**న ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు **శ్రీమతి అన్నవరపు సుహాసిని & శ్రీ చదలవాడ కరుణాకర్** (రుణగ్రహీతలు) చెల్లించాల్సిన **రూ.33,56,872/- (రూపాయలు ముప్పై మూడు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మాత్రమే) 30-05-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర **రూ.21,00,000/- (రూపాయలు ఇరవై ఒక లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.2,10,000/- (రూపాయలు రెండు లక్షల పది వేలు మాత్రమే)**

**( స్థిరాస్తి సంక్షిప్త వివరణ తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఏదైనా)**

రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం ఎల్ బి నగర్ మునిసిపాలిటీ తుమ్మబౌలి గ్రామంలోని రాక్ టౌన్‌లోని వార్డు నంబర్ 3, బ్లాక్ నంబర్ 12, ప్లాట్ నం. 372, సర్వే నం 12 టు 16 "రాఘూ రెసిడెన్సీ" యొక్క మూడవ అంతస్తులో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నంబర్ 8, సాధారణ ప్రాంతంతో సహా 780 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా పాటు 267 చదరపు గజాల మొత్తం విస్తీర్ణంలోని 20 చదరపు గజాలు లేదా 16.72 చ.మీటర్లు విభజించబడని భూమి వాటాతో, మరియు **భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నంబర్ 371, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 373, **తూర్పు:** ప్లాట్ నంబర్ 341, **పశ్చిమం:** 30 అడుగుల రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** కారిడార్ మరియు ఫ్లాట్ నం. 9.

ఎన్‌కంబ్రెన్స్ ఏదైనా : నిల్

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx**లో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేది: 30-05-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.



**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

ఖమ్మం బ్రాంచ్
ఫోన్ నం: 08742-298955, మొబైల్ నం:: 7625079213
ఇ-మెయిల్: : khammam@canfinhomes.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **08-07-2025**న ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు కొర్ర రుక్మిణి భర్త లక్యా మరియు కొర్ర రాజేష్ తండ్రి లక్యా చెల్లించాల్సిన **రూ.50,34,848/- (రూపాయలు యాభై లక్షల ముప్పై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) 30-05-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర **రూ.62,00,000/- (రూపాయలు అరవై రెండు లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.6,20,000/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే)**

**ఆస్తి యొక్క వివరణ**

ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం జిల్లా ఉమ్మడి సబ్ రిజిస్టర్, మల్లెమడుగు రెవెన్యూ, పాండురంగాపురం, కైకొండగూడెం గ్రామపంచాయతీ, ఖమ్మం వద్ద సర్వే నం.272, ప్లాట్ నెం.146, 182-09 చదరపు మీటర్లకు సమానమైన 217-78 చదరపు గజాల విస్తీర్ణంలోని మొత్తం భాగం మరియు సరిహద్దు: **తూర్పు:** ప్లాట్ నెం.135, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రహదారి, **ఉత్తరం:** ప్లాట్ నెం.146 పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నెం.147. **తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్:** నిల్.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **08-07-2025**న ఇ-వేలం నిర్వహించడం ద్వారా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు **కొమటి నీలమ్మ D/o** కొమటి బసవయ్య మరియు బర్రె **బేబి** స్వర్ణలత D/o బర్రె సామ్యూల్ చెల్లించాల్సిన **రూ.33,01,451/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ఒక వేయి నాలుగు వందల యాభై ఒకటి మాత్రమే) 30-05-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి రికవరీ కోసం ఇ-వేలం నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర **రూ.38,10,000/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పది వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ.3,81,000/- (రూపాయలు మూడు లక్షల ఎనభై ఒక వేలు మాత్రమే)**

**ఆస్తి యొక్క వివరణ**

ఖమ్మం జిల్లా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ రామ్ నగర్ రోడ్ నెం.10, ముస్తఫా నగర్, అద్దాలమేడ వీధి, ఖమ్మం వద్ద సర్వే నం.468/AA, ప్లాట్ నెం.30లోని 118-75 చదరపు గజాలు, 99-29 చదరపు మీటర్లకు సమానమైన మొత్తం భూభాగం మరియు సరిహద్దు: **తూర్పు:** ఎం.రామ కృష్ణ రెడ్డి భూమి, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం:** సూర్య ప్రకాష్ పాపిరెడ్డి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం.29.

**తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్: నిల్.**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx**లో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేది: 31-05-2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.



**డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్**

Deccan Healthcare Limited StayWoW

ఇం.నం. 6-3-347/17/5/A1 బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ తెలంగాణ-500082
ఇమెయిల్: mailto@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: www.deccanhealthcare.co.in

**మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేసిన స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన** (రూ.లక్షల్లో)

| క్ర. సంఖ్య | వివరాలు | స్టాండ్ అలోన్ త్రైమాసిక ముగింపు 31/03/2025 ఆడిట్ చేసిన | 30/12/2024 ఆడిట్ చేయని | 31/03/2024 ఆడిట్ చేసిన | సంవత్సర ముగింపు 31/03/2025 ఆడిట్ చేసిన | 31/03/2024 ఆడిట్ చేసిన |
|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2082.12 | 2042.88 | 1596.82 | 7513.19 | 5972.89 |
| 2 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 24.72 | 21.07 | 29.58 | 166.92 | 224.29 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 24.72 | 21.07 | 29.58 | 166.92 | 224.29 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 13.60 | 15.57 | 12.84 | 119.79 | 152.17 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 15.28 | (0.02) | 4.65 | 15.22 | (0.08) |
| 6 | ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ మూలధనం ఒక్కొక్కటి రూ. 10/- | 2342.55 | 2266.58 | 2037.62 | 2342.55 | 2037.62 |
| 7 | ప్రతి షేరుకు ఆదాయం (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగింపు & నిలిపివేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | |
| | ఎ: బేసిక్ | 0.06 | 0.07 | 0.06 | 0.56 | 0.82 |
| | బి: డైల్యూటెడ్ | 0.05 | 0.06 | 0.06 | 0.47 | 0.82 |

| క్ర. సం. | వివరాలు | కన్సాలిడేటెడ్ త్రైమాసిక ముగింపు 31/03/2025 ఆడిట్ చేసిన | 30/12/2024 ఆడిట్ చేయని | 31/03/2024 ఆడిట్ చేసిన | సంవత్సర ముగింపు 31/03/2025 ఆడిట్ చేసిన | 31/03/2024 ఆడిట్ చేసిన |
|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2074.72 | 2042.88 | 1596.82 | 7505.79 | 5972.89 |
| 2 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 23.49 | 19.93 | 30.53 | 163.02 | 221.38 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 23.49 | 19.93 | 30.53 | 163.02 | 221.38 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 12.35 | 14.43 | 12.82 | 115.87 | 149.26 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 15.28 | (0.02) | 4.65 | 15.22 | (0.08) |
| 6 | ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ మూలధనం ఒక్కొక్కటి రూ. 10/- | 2342.55 | 2266.58 | 2037.62 | 2342.55 | 2037.62 |
| 7 | ప్రతి షేరుకు ఆదాయం (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగింపు & నిలిపివేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | |
| | ఎ: బేసిక్ | 0.05 | 0.07 | 0.06 | 0.54 | 0.80 |
| | బి: డైల్యూటెడ్ | 0.05 | 0.06 | 0.06 | 0.45 | 0.80 |

గమనికలు: (1) పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015 యొక్క నిబంధన 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేయబడిన ఆడిట్ చేయబడిన సంవత్సరాంతపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ అంటే www.decanhealthcare.co.in లో అందుబాటులో ఉంది (2) ఈ స్వతంత్ర & ఏకీకృత ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను మే 29, 2025న ముగిసిన ఆడిట్ కమిటీ సమావేశంలో సమీక్షించింది మరియు మే 29, 2025న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది.

ప్రదేశం : హైదరాబాద్
తేది : మే 29, 2025

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్ కోసం
సం/- డా. మింటో పి గుప్తా - మేనేజింగ్ డైరెక్టర్



**ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్**

CIN : L15432TG1990PLC032731

నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ

మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సర ముగింపు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్)

| Sl. No. | Particulars | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2025 ఆడిటెడ్ | 31.12.2024 అన్‌ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | ముగిసిన సంవత్సరం 31.03.2025 ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | స్టాండ్ అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2025 ఆడిటెడ్ | 31.12.2024 అన్‌ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ | ముగిసిన సంవత్సరం 31.03.2025 ఆడిటెడ్ | 31.03.2024 ఆడిటెడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 1,039.23 | 3,516.91 | 7,268.06 | 10,531.08 | 11,293.30 | 1,018.77 | 3,441.18 | 7,242.00 | 9,971.65 | 10,896.28 |
| 2 | నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు#) | 165.84 | 149.14 | 89.41 | 802.34 | 887.20 | 155.00 | 89.56 | 65.11 | 298.60 | 516.04 |
| 3 | నికర లాభం/(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత#) | 165.84 | 149.14 | 45.95 | 802.34 | 843.74 | 155.00 | 89.56 | 21.65 | 298.60 | 472.58 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం/ (నష్టం) (ఎక్స్‌ట్రార్డినరీ తర్వాత మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్#) | 109.40 | 110.81 | 49.90 | 574.07 | 625.70 | 101.58 | 67.81 | 32.36 | 210.47 | 357.80 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | | | | | | | | | | |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 | 3,225.20 |
| 7 | రిజర్వులు(రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినవిధంగా | | | | | | | | | | |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (ఒక్కొక్కటి రూ.10/-) (కొనసాగించే మరియు నిలిపి వేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | | | | | | |
| | · బేసిక్ | 0.34 | 0.34 | 0.15 | 1.78 | 1.94 | 0.31 | 0.21 | 0.10 | 0.65 | 0.64 |
| | · డైల్యూటెడ్ | 0.33 | 0.34 | 0.15 | 1.74 | 1.94 | 0.30 | 0.21 | 0.10 | 0.64 | 0.64 |

గమనిక:

ఎ) మార్చి 31, 2025 తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి పైన పేర్కొన్న ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు మే 30, 2025 న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించింది.

బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) మరియు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ **(www.bseindia.com) & (www.nseindia.com)**లలో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో **(www.prudentialsugar.com)** అందుబాటులో ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: మే 30, 2025

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- వినోద్ కుమార్ బైద్, ఛైర్మన్ & డైరెక్టర్
DIN: 00010142



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ కార్యాలయం: అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డి.నం:11-28, షాప్-17, 18, 19, 20, సిద్దప్ప రోడ్, బృందావన్ కాలనీ, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218
బ్రాంచ్ కార్యాలయం: 3వ అంతస్తు, డి.నం.-5-111/1, షాప్-1, కెవిఎల్ఎస్ ప్లాజా, టిజిపిడిసిఎల్ సబ్ స్టేషన్ దగ్గర, సంజీవ్ నగర్, సంగారెడ్డి, తెలంగాణ-502001
బ్రాంచ్ కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003
బ్రాంచ్ కార్యాలయం: రెండవ అంతస్తు యొక్క పార్ట్ ఎ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072
బ్రాంచ్ కార్యాలయం: షాప్ నం. 8 & 9, మొదటి అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లి. పక్కన, పార్క్ రోడ్, కర్నూలు-518001

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.

దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | లొద్దిపల్లె వీర భీమరాజు (రుణగ్రహీత) రాగిపోగు ప్రభావతి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHKNO00001475514 & LHKNO00001475515 | డి.నం.41-195, సర్వే నం. 1137 ఎన్‌టిఆర్ కాలనీ వనపర్తి గ్రామం మరియు మండలం వనపర్తి జిల్లా మహబూబ్‌నగర్ తెలంగాణ పిన్‌కోడ్-509103 | రూ. 32,93, 626.00/- మే 28, 2025 | రూ. 34,83, 259/- / రూ. 3,48, 326/- | జూన్ 10, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 17, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2 | గౌండ్ల సతీష్‌గౌడ్ (రుణగ్రహీత) గౌండ్ల అంజమ్మ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHKKY00001491943 & LHKKY00001501629 | ప్లాట్ నం. 9, సర్వే నం. 281 మరియు 282/1, ఇస్నాపూర్ గ్రామం మరియు జి.పి., పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ | రూ. 51,26, 763.00/- మే 28, 2025 | రూ. 53,38, 467/- / రూ. 5,33, 847/- | జూన్ 10, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 17, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3 | శివనూరి విష్ణు (రుణగ్రహీత) శివనూరి రజిత (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. NHSEC00001506975 | ఇం.నం. 29-1393/247/బి/1 (పిటిఐ నం. 1170766863) (పాత నం. ఇం.నం. 29-143/51 & 30-149/24) ప్లాట్ నం. 247-బి, సర్వే నం. 324/1, దీన్‌దయాళ్ నగర్, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ & మండలం లిమిట్స్‌లో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. | రూ. 1,37,04, 498.00/- మే 28, 2025 | రూ. 1,39,58, 730/- / రూ. 13,95, 873/- | జూన్ 10, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 17, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | ఎన్ నిరంజన్‌కుమార్ దామోజిపురపు (రుణగ్రహీత) దామోజిపురపు పల్లవి (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHKKY00001321905 | ఫ్లాట్ నం. జి1, ఇం.నం.6-95/18/జి1, ప్లాట్ నం. 295, క్ర.సం.366 మరియు 367, శ్రీ నిలయం, ఎంఐజి ఫేజ్ 2, హుడా కాలనీ, చందానగర్ గ్రామం, జిహెచ్ఎంసి సర్కిల్, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ | రూ. 24,92, 422.00/- మే 28, 2025 | రూ. 37,46, 250/- / రూ. 3,74, 625/- | జూన్ 24, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జులై 01, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 30, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 5. | ఎన్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సయ్యద్ అజీమ్ ఉన్నీసా (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. NHKNO00000834063 | హౌజ్ బియరింగ్ నం. 87-107, ప్లాట్ నం. 152, సర్వే నం. 728/1, కల్లూరు గ్రామం, మాధవి నగర్, కర్నూల్ సిటీ, కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ అధికారి పరిధిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ | రూ. 22,08, 632.00/- మే 28, 2025 | రూ. 80,10, 090/- / రూ. 8,01, 009/- | జూన్ 10, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 17, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | ఎన్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సయ్యద్ అజీమ్ ఉన్నీసా (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. NHKNO00000834087 & NHKNO00000834088 | హౌజ్ బియరింగ్ నం. 45-142/70, ప్లాట్ నం. 102, సర్వే నం. 385/1, కల్లూరు గ్రామం, వెన్నూస్ కాలనీ, కర్నూల్ సిటీ, కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ అధికారి పరిధిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ | రూ. 42,96, 843.00/- మే 28, 2025 | రూ. 1,28,30, 283/- / రూ. 12,83, 028/- | జూన్ 10, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 17, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 16, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జూన్ 16, 2025 మరియు జూన్ 30, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 16, 2025 మరియు జూన్ 30, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 16, 2025 మరియు జూన్ 30, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేది : మే 31, 2025
ప్రదేశం : రంగారెడ్డి, మల్కాజ్‌గిరి, తెలంగాణ, మహబూబ్‌నగర్, కర్నూల్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

## క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన రాజశ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బోయిన్పల్లి మే 30 (సాక్ష్యం న్యూస్)
మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో కలిసిన గౌతమ్ నగర్ డివిజన్ రాజ శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు. ఈ సందర్భముగా కాలనీవాసులు పలు సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. కాలనీలోని సిద్ధి వినాయక దేవాలయం సమీపంలో భారీ వృక్షానికి గల చెట్టుకొమ్మలు విద్యుత్ తీగలను ఆనుకొని ఉండడంతో



వర్షం, గాలులు వీచినప్పుడు స్థానికులు కరెంటు షాక్ కు గురవుతున్నారని, చెట్టు కొమ్మలు కొట్టివేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడుకొండలు ప్రధాన కార్యదర్శి జయప్రకాశరావు, రాము, శ్రీకాంత్, ప్రకాష్ రెడ్డి, సాయి కుమార్, బి ఆర్ యస్ పార్టీ నాయకులు జెఎసి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారాలకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధాన్యము కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి..

సాక్ష్యం (పాపన్నపేట, మే 30):
వర్షాకాలం తరిమికొస్తుందని మండల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు ఆయన శుక్రవారం పాపన్నపేట మండల



పరిధిలోని మిన్పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం ముంచుకొస్తుందని త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆయన సూచించారు, ఇప్పటికే మిన్పూర్లో ధాన్యం కొనుగోలులో ఆలస్యమైందని ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో పంపించాలని ఆయన ఆదేశించారు, మిన్పూర్ లో ధాన్యం బస్తాలను వెంటవెంటనే పంపకపోవడం పట్ల నిర్వాహకులపై ఆ సహనం వ్యక్తం చేశారు, మండల పరిధిలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు దగ్గర పడ్డాయని కేవలం మిన్పూర్ ,కొడపాక ముద్దాపూర్ గ్రామాలలో వెనుకబడినట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ అనుకున్న విధంగా లారీలు అందుబాటులో లేకపోతే మరిన్ని లారీలు తెప్పించుకొని రైతులకు ఏమాత్రం ఇబ్బందులు ఎదురవకుండా ధాన్యాన్ని తరలించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాల్సిందిగా ఆయన సూచించారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ సతీష్ కుమార్ తదితరులున్నారు.

## పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్, మే 30:
జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి శుక్రవారం వివిధ శుభకార్యాలలో పాల్గొని, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వివాహ మహోత్సవంలో వారు హాజరయ్యారు. పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్దార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గారి కుమారుడి వివాహం ఈ సందర్భంగా ఘనంగా జరిగింది. నూతన వధూవరులను వారు ఆశీర్వదించి, వారికి







సుదీర్ఘ, సుఖమయ దాంపత్య జీవితం కావాలని ఆకాంక్షించారు. తర్వాత, పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని ఆంజనేయులు గారి మనమరల నూతన పుష్పలంకరణ వేడుక లో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి చిన్నారిని ప్రేమగా ఆశీర్వదించి, కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, హాట్యా తండాలో జరిగిన మరో వేడుకలో పాల్గొన్న వారు, ఓయూ విద్యార్థి నాయకులు విజయ్ గారి కుమారుని మొదటి జన్మదిన వేడుక లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, బలమైన ఆరోగ్యం, ఉజ్వలా భవిష్యత్తు కలుగాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కమ్మగాని నాగన్నా, యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, రమేష్, మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండి మదర్, గణేష్, యకన్న, పార్టీ సీనియర్ నాయకులు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డిమాండ్ ఉన్న పంటల సాగు

ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ, డెంగీ, కరోనా, పలు వైరస్ ల వలన కలిగే అనారోగ్య లక్షణాల నుండి సంరక్షణకు, రోగ నిరోధక శక్తి పెరగాలంటే అధిక పోషకాలు ఔషధ గుణాలు ఉన్న ఆగాకర (బోడకాకర) సాగు చాలా ముఖ్యం. వీటిని ఏక పంటగా, అంతర పంటగా, బోర్డర్ పంటగా, టెర్రస్ (మిద్దె) తోటలుగా, ఇంటి అవరణంలో పెంచుకోవచ్చు. ఒకప్పుడు ఈ తీగ జాతి పంట అటవీ ప్రాతంలో సహజసిద్ధంగా పండేవి, రానురాను ఈ పంటకు మార్కెట్ డిమాండ్ పెరిగింది. దీనివలన రైతులు ఈ పంటను చిన్న చిన్న కమతాల్లో సాగు చేసుకోవచ్చు

**విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు ఉన్న ఆగాకర (బోడకాకర) సాగుతో అధిక దిగుబడి**

## నికర ఆదాయం చిన్న, సన్నకారు రైతులకు గొప్ప వరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 (సాక్ష్యం న్యూస్)

లాభాలు :
-బోడ కాకర సాగును అన్నీ పంటల కంటే ముందుగానే (మే నెలలోనే) ప్రారంభిస్తారు. 2 నెలలలోనే పంట చేతికొస్తుంది. 6 నెలల వరకు దిగుబడి ఉంటుంది.
-సీజన్, డిమాండ్ ను బట్టి కిలో రూ.80 నుండి రూ.200 వరకు ఉంటుంది.
-బోడ కాకరలో పోషకాలు , ప్రోటీన్లు మెండుగా ఉంటాయి. ఇతర కూరగాయలతో పోలిస్తే బోడకాకర సాగు లాభదాయకం
-ఒక ఎకరంలో 4 నుంచి 6 నెలల కాలం లో కనీసం రూ.4 లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది.

విత్తనం ద్వారా:
ఇది సులువైన పద్ధతి. విత్తనం మొలక 10 %-% 15 శాతంగా ఉంటుంది. అందులో మరల ఆడ, మగ మొక్కలు వుంటాయి. ఆడ మొక్కలు 15 %-% 20 శాతం ఉంటాయి. ఎకరాకు 2%శ%1 మీ. దూరంలో నాటుటకు 1000 ఆడ మొక్కలు అవసరం అవుతాయి. దీనికి 3000 మొక్కలు అనగా 9000 (మొలక 30% కనుక) గింజలు కావలసి వస్తాయి. ఈ విధంగా ఎకరాకు అరకుంచం విత్తనం అవసరమవుతుంది. పొలంలో 6%ఇ%6 మీ. దూరంలో నాటిన స్తంభాల మధ్య 2ఐ2 మీ. చొప్పున 16 మొక్కలు వస్తాయి. (అనగా 36



చ.మీ.లకు) ప్రతి 10 ఆడ మొక్కలకు 1 మగ మొక్కను విధిగా వుంచుకోవాలి. దాదాపు 1000 ఆడ మొక్కలకు 100 మగ మొక్కలు ఉండాలి.

నారుమడిని 4ఐ1 మీ. సైజులో ఎత్తులో తయారుచేయాలి. 15 సెం.మీ. వరుసల మధ్య 10 సెం దూరంలో విత్తనాలు విత్తాలి. వీటిపై గడ్డి వేసి పెట్టాలి. 40-45 రోజులలో మొలకలు వస్తాయి.

మార్చి నెలాఖరులో నారుమడి వేస్తే, జూన్లో నాటుటకు తయారవుతాయి.

నాటుట:
దుంపలను గాని విత్తనం మొక్కలను 30%శ30ఐ%30 సెం.మీ. కొలతలు కలిగి పెంట ఎరువుతో నిండిన గుంతలలో నాటుకోవాలి. నేరుగా గుంతలలో విత్తనాలు నాటుకోవాలంటే ప్రతి గుంతకు 10-15 విత్తనాలు వేస్త 3-5 మొలకలు 40-45 రోజులలో వస్తాయి. అప్పుడు ఒక ఆడ తీగను వుంచి మిగతావి వేరే చోట నాటుకోవాలి.

పంట కాలం :
-మే/జూన్ నుంచి అక్టోబర్/నవంబర్ వరకు ఉ ంటాయి. తర్వాత తీగ చనిపోతుంది. దుంప భూమిలో సుప్తావస్థలో ఉంటుంది. మళ్లీ మే/జూన్లో మొలకెత్తుతుంది.
-అయితే జూన్ -అక్టోబర్ మధ్యలో ఎక్కువగా పూసే ఆడ మొక్కలను, తక్కువ ఎత్తులో పూసే మగ మొక్కలను ఎంచుకోవాలి.
-సాధారణంగా ఆకులు ఒకే తమ్మెతో తీగలు ఎక్కువ దిగుబడి ఉంటుంది. 2.5 కిలోలు మొక్కకు ఇస్తుంది. అదే ఆకులు 3-5 తమ్మెలుగా ఉ న్నటువంటి తీగలు తక్కువ దిగుబడి అంటే 1.0-1.5 కిలోలు మొక్క ఇస్తుంది.
-అదే విత్తనమైతే ప్రతి గుంతలో 10-15 విత్తనాలు వేయాలి.
-అందులో నుంచి 3-5 పిలుకలు / మొక్కలు 40-45 రోజుల్లో వస్తాయి.
పందిరి: భూమికి 4-6 అడుగుల ఎత్తులో కొబ్బరి తాడు /జిఐ వైరులతో పందిరి ఏర్పరచుకోవాలి. తీగలను అంతటా పాకించాలి. లేదా ప్రతి మొక్క రెండు పాదలు ఏర్పాటు చేసుకొని తీగలను అల్లించవచ్చు.

దిగుబడి:
దీన్ని సాధారణంగా వెజిటబుల్ చికెన్ అని అంటారు. పంట 45 నుంచి 50రోజుల్లో పూతకు వస్తుంది. పూత నుంచి కాయ కాయడానికి వారం రోజులు పడుతుంది. వారానికి రెండుసార్లు కోతకు వస్తుంది. ప్రతి కోతకు ఎకరం 40-50 కిలోలు వస్తాయి. సాధారణంగా 15-20 కిలోలు ఎకరానికి దిగుబడి వస్తుంది. ఆగష్టు నుండి అక్టోబరు చివరి దాకా కాయలు వస్తాయి. ఆపై తీగలు ఎండిపోతాయి. మరల మరుసటి సంవత్సరం తొలకరికి దుంపలు చిగురిస్తాయి. వారానికి రెండు సార్లు కోత వస్తుంది. ప్రతి కోతకు 40 కిలోల కాయలు వస్తాయి. 8-10 క్వి/ఎకరాకు, అధిక దిగుబడికి మొదటగా బ్రష్ తో మగ పూల నుండి పుప్పొడి సేకరించి, ఉదయం వేళలో ఆడ పూలపై అద్దాలి. వెదురు బుట్టలలో అడుగున ఎండుగడ్డి వేసి, కాయలతో నింపి తడి గోనె సంచిలో కప్పి ప్యాకింగ్ చేసి దూరం ప్రాంతాలకు మార్కెట్ చేస్తారు. కాపు అనంతరం నవంబరు నుండి నీరు పెట్టరాదు. నిద్రావస్థలో వుంచాలి. మరల మే నుండి మొలకలు వస్తాయి.

ముఖ్యాంశాలు:
-తప్పనిసరిగా ప్రతి 10 ఆడ మొక్కలకు, ఒక మగ మొక్క చొప్పున నాటుకోవాలి.
-మగపూల నుండి సేకరించిన పుప్పొడిని మెత్తటి బ్రష్ తో తీసుకొచ్చి ఆడపూలపై అద్దితే ఎక్కువ దిగుబడి వస్తుంది.
-వర్షాకాలంలో వర్షపాతం తక్కువైనపుడు 10 రోజులకోసారి తేలికపాటి తడులు ఇవ్వాలి.

రాయితీలు:
రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం నుండి పందిరి సాగుకు రూ. 50 వేల రాయితీ కలదు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు :
అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా ఉండే బోడ కాకరలో విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు ఉ న్నాయి. దీంతో మార్కెట్లో డిమాండ్ ఉన్నది. కిలో రూ.80 నుంచి రూ.200 ధర పలుకుతుంది. ఉద్యాన రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు.

## కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట మే30( సాక్ష్యం న్యూస్ ) :
మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఆదివాసి




మావోయిస్టులపై ఏకపక్ష దాడులను ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యంపై ఎంత మాత్రం గౌరవమున్న తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్ లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరి వేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు ఒకవైపు మావోయిస్టులు శాంతియుత చర్చలకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించిన ఎంత మాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆదివాసిగూడలపై కాల్పులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు మావోయిస్టులను అత్యంత పాశవీకంగా చంపివేసి కనీసం శవాలను సైతం కుటుంబ సభ్యులు ఇవ్వకుండా మనోవేదన గురి చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమని ప్రకటించిన మోడీ మనదేశ పౌరులు తమకు నచ్చిన విధానంతో పోరాడుతుంటే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో మార్చుకోవాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారం ఉందనే అహంతో మానవత్వాన్ని మంట కలపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు సీనియర్ నాయకులు నాగెల్లి కొంరయ్య జిల్లా డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి బుడిమె సురేందర్ పెద్దారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాడుదాం

**కార్మిక ఉద్యమ సారధి సిఐటియు జెండా ఆవిష్కరణ**

నారాయణఖేడ్ మే 30( సాక్ష్యం న్యూస్)
సిఐటియు ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో



నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని శుక్రవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలో చాకలి ఐలమ్మ పార్కు వద్ద సిఐటియు జెండాను ఆయన ఎగురవేశారు.
ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూకార్మికులు కర్షకులు శ్రామిక జీవుల సమస్యలపై పోరాడేందుకు సిఐటియు 1970 మే 30న కలకత్తా నగరంలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా సిఐటియు కార్మికుల పక్షాన సమర శీలంగా పోరాడుతూ వస్తుంది అన్నారు. 1991లో సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు దేశవ్యాప్తంగా ఉ ద్యమాలు నడిపిందని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు అమలు చేసిన నూతన ఆర్థిక విధానాల ప్రభావంతోటే కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారులు తమ లాభాలు పెంచుకొని కుబేరులవుతున్నారన్నారు. వారికి మరింత లాభం చేకూర్చి శ్రామికుల శ్రమను దోచుకునేందుకు వీలుగా ప్రధానమంత్రి మోడీ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారన్నారు.
లేబర్ కోడ్ లో అమల్లోకి వస్తే 95% మంది కార్మిక వర్గం వెట్టి చాకిరిలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని అన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ, బోనస్ వంటి సదుపాయాలు అందని ద్రాక్షగా మారుతాయి అన్నారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న వర్కర్లకు డ్రైవర్లకు వాటర్ మెన్ లకు వేతనాలు పెంచాలని వారికి ప్రతి నెల కాస్మోటిక్ అరుకు లు ఇవ్వాలని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే జూలై 9నతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు శకుంతల సిద్ధమ్మ రవి సత్యనారాయణ ఆదాం తుకారాం సంగప్ప తదితరులున్నారు

## కళ ఒక ఔషధం !

హైదరాబాద్, మే30( సాక్ష్యం న్యూస్ ) :
హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం. ఎ.టి ) ,హిమాయత్ నగర్ , హైదరాబాద్ మరియు స్వాస్థ్యకళా నికేతన్ (ఆంత్రోపోసోఫిక్ మెడిసిన్ స్వాస్థ్యనికేతన్ ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ యూనిట్ ) బెంగళూరు సౌజన్యంతో ‘ కళ ఒక ఔషధం’ చికిత్సా విధానం పై శ్రీ న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు స్మారక ప్రసంగం పురస్కరించుకొని ఒక్క రోజు వర్క్ షాప్ ని స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో నిర్వహించారు. బెంగుళూరు కు చెందిన ప్రముఖ ఆర్ట్ మరియు కాంప్లిమెంటరీ ఇంటిగ్రేటెడ్ థెరపిస్ట్ డా.వాహిదా మూర్తి , శ్రీమతి శిల్పిక తురాకియా హైదరాబాద్ తో కలిసి ఆర్ట్ తో చికిత్స పై వర్క్ షాపు ని నిర్వహించారు. కళ ఒక ఔషధం ఎందుకు ? కళ చికిత్సలో అంతర్భాగం, కళ శారీరక మరియు మానసిక రోగనిరోధక శక్తిని ఎలా పెంచుతుంది ? కళలో లోతైన వైద్య శక్తులు దాగి ఉన్నాయని ఎన్నో ఆసక్తికరమైన అంశాలను వివరించారు. అసోసియేషన్ అధ్యక్షులు డా. కె.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ , రామకృష్ణ ఫార్మాస్యూటికల్ అధినేత , గొప్ప హెూమియోపతి



అభిమాని , దివంగత శ్రీ న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు పేర నిర్వహించే స్మారక ఉపన్యాసం లో ‘ ఆర్ట్ ఈజ్ మెడిసిన్ ‘ అనే అంశం పై వైవిధ్యమైన వర్క్ షాప్ ని నిర్వహించడం విశేషమని తెలిపారు. ఎన్.వి. శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ లో హెూమియోపతి వైద్యాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేసిన మార్గదర్శకుల్లో ప్రముఖుడని ప్రశంసించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా నిరంతరం తాము నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సహకరిస్తున్నవారందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో జె ఎస్. పి. ఎస్,ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాల మరియు హంస హెూమియోపతి కళాశాలల పోస్ట్ గ్రాడ్యుయేట్లు , ఫ్యాకల్టీ ప్రొఫెసర్ డా. ఎ.వి.రాజేశ్వర్ రావు , ప్రొఫెసర్ డా.లగ్నజిత రావి పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ప్రత్యేక అతిథి హెూమియో అదనపు సంచాలకులు , జి ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ఎన్.లింగరాజు హాజరయ్యి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ శ్రీమతి సుధ ఎన్ శ్రీనివాస్ రావు , అసోసియేషన్ టెక్నికల్ అడ్వైసర్ డా.సి.వి.స్వామి , ఐ.సి.ఆర్.హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా.వేణు గోపాల్ గౌరి , ఉపాధ్యక్షురాలు డా.రాజేశ్రీ పై.షా , ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గౌతమ్ రాళ్ళబండి , సహాయ కార్యదర్శి ,డా. ఆర్.శృతి , మెంబర్ డా.పి.శ్రీనివాస్ , క్రేనియో సాక్రల్ థెరపిస్ట్ శ్రీ కేతన్ , సీనియర్ హెూమియో ప్రాక్టీషనర్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

హైదరాబాద్,మే 30(సాక్ష్యం): ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్లోని మధురానగర్లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్లోని రెసిడెన్షియల్ బిల్డింగ్లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## రజతోత్సవ సభకు తరలిరావాలి: టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మూడ వేణు

చిట్యాల మే 30 (సాక్ష్యం)
హైదరాబాద్ జలవిహార్ లో శనివారం తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు లు స్వచ్ఛందం గా తరలివచ్చి జయప్రదం చేయా లని టీయూడబ్ల్యూజె( హెచ్ 143) నల్లగొండ



జిల్లా కార్యదర్శి మూడ వేణు కోరారు. చిట్యాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ టీజెఎఫ్ ఆవిర్భవి%శీ%చి ఈనెల 31 తో 25 సంవత్సరాల ను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రజితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని వారు పిలుపుని చ్చారు.

## షీ టీమ్స్ ,డ్రగ్స్,సైబర్ నేరాల పై అవగాహన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 (సాక్ష్యం న్యూస్):
ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీం మహిళా ఎస్. ఐ.సునంద , సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ , సంయుక్తంగా ఏకశిల ఏంజెల్స్ స్కూల్ మహబూబాబాద్ నందు నిర్వహించుచున్నటువంటి గవర్నమెంట్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ అవగాహన కార్యక్రమం నందు మ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏ టీఎం లికార్డ్ వివరాలు,ఓ టీ పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100 కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్ , ట్విట్టర్ , ఇన్స్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని,తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని. షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య





తీసుకుంటామని చెప్పడం జరిగింది. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత మరియు విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు టి సేఫ్ యాప్ గురించి దాని యొక్క పనితీరు గురించి దాన్ని ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా విద్యార్థినీ విద్యార్థులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి వివరించారు. ఫోక్సో చట్టం గురించి మరియు మానవ అక్రమ రవాణా గురించి బాల్యవివాహాలు గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి , రమేష్ పాల్గొన్నారు

# జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

–టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు

–జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు: రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

జగిత్యాల,మే 30( సాక్ష్యం న్యూస్): మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని,ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు.





ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్,జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# గత ఏడాది కంటే ఐదు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు

**చివరి దశలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల, సేకరణ,రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 (సాక్ష్యం న్యూస్):
తొర్రూరు మండలం అమ్మాపురం, మాటేడు, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల, నరసింహులపేట మండల" కేంద్రాలలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వాహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈ రోజుసాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు, మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్స్ ద్వారా రోడ్డుపైకి దానియాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో ఈ కేంద్రంలో దానియాన్ని తరలించడం జరుగుతుందన్నారు, కుమ్మరి కుంట్లలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు, నరసింహపేట మండల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉ ందని, రవాణాలో కొంత జాప్యం ఉ న్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు,హమాలీలను తో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మ శెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేష్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్న, లతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా ఈ కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ఆయన వారితో చెప్పారు, ధాన్యం సేకరణ రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం వర్షాలు పడే సూచన ఉన్నందున అందుకు తగిన విధంగా కేంద్రాల నిర్వహకులు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు, పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి





భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన కోరారు, ధాన్యం కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు, ఏలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రిలయన్స్ డిజిటల్ వారి 'బూట్ అప్ ఇండియా' సేల్ నేటి యువ తరాన్ని ఉత్తమ టెక్ డీల్స్ మరియు రూ. 1 కోటి స్కాలర్షిప్ తో ప్రోత్సాహపరుస్తోంది

ముంబయి,
మే 30, 2025(సాక్ష్యం న్యూస్):
రిలయన్స్ డిజిటల్, ఇండియా వారి అగ్రగామి ఎలక్ట్రానిక్స్ రిటైలర్, వారి అతిపెద్ద లాప్టాప్ సేల్ %–% బూట్ అప్ ఇండియాను ప్రారంభిస్తున్న ప్రకటన చేయడానికి గర్వంగా ఉన్నారు. కేవలం సేల్ మాత్రమే కాకుండా, బూట్ అప్ ఇండియాకు ఒక శక్తివంతమైన ధ్యేయం ఉ న్నది: రేపటి అవకాశాల కోసం నేటి విద్యార్థులను ప్రోత్సాహపరిచి సిద్ధపరచడం. ఈ చొరవ, 31 మే నుండి 31 ఆగస్టు వరకు జరిగే బూట్ అప్ ఇండియా సేల్ ను కేవలం ఒక షాపింగ్ ఈవెంట్ గా మాత్రమే కాకుండా, ఇండియా లోని రాబోవు తరం లీడర్స్, తయారీదారులు, మరియు వినూత్నకారుల కోసం ఒక నిజమైన లాంచ్ ప్యాడ్ గా చేస్తోంది. బూట్ అప్ ఇండియా సేల్ లో రిలయన్స్ డిజిటల్ మరియు మై జియో స్టోర్స్ లో మరియు %తీవశ్రీఖుఅవెవఎఅస్త్రఖుశ్రీ.ఱఅ% పై లభించే అద్భుత ఆఫర్లు ఉన్నాయి.




లాప్టాప్, యాక్సెసరీస్, మరియు ఇతర ఐటీ ఆవశ్యకతల యొక్క అద్భుత ధరలకు అదనంగా, బూట్ అప్ సేల్ లో అద్భుత బహుమతులు ఉన్నాయి:
- దేశమంతా విద్యార్థులకు రూ. 1 కోటి స్కాలర్షిప్
- 25 కార్లులి, 40 బైకులులి, మరియు 450కి పైగా ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్లి గెలవడానికి ఒక అవకాశం.
- ప్రతి కొనుగోలులో బహుమతి, ప్రతి కస్టమర్ కోసం ఖచ్చితమైన బహుమతులు
- బ్యాంకు ఆఫర్లు మరియు క్యాష్ బ్యాక్స్

బూట్ అప్ ఇండియా అనేది ఒక ఇంటిగ్రేటెడ్ క్యాంపెయిన్, ఇందులో ఇన్–స్టోర్ యాక్టివేషన్స్, సోషల్ మీడియా కమ్యూనికేషన్స్ మరియు పాల్గొనే కార్యక్రమాలు ఎవెన్యూస్ లో ఉంటాయి. సామర్థ్యతను బలపరిచే, మరియు టెక్నాలజీని మరింత అందుబాటులోకి తీసుకురావాలన్న రిలయన్స్ డిజిటల్ వారి లక్ష్యం క్యాంపెయిన్ లో కనిపిస్తుంది. మీరు కాలేజీలో చదువుతున్న విద్యార్థి అయినా, మీ పిల్లల భవిష్యత్తులో పెట్టుబడి చేస్తున్న తల్లిదండ్రి అయినా, ప్రొడక్టివిటీ కోసం అప్డేట్ అవుతున్న ప్రొఫెషనల్ అయినా, అధిక పెర్ఫార్మెన్స్ కోరుతున్న గేమర్ అయినా, క్రియేటివ్ సరిహద్దులను దాటాలనుకున్న క్రియేటర్ అయినా, లేదా డిజిటల్ ప్రపంచాన్ని అన్వేషించాలనుకునే సీనియర్ అయినా, మీ కోసం లాప్టాప్ ఉ ంది. బూట్ అప్ ఇండియా సేల్ ను అన్వేషించండి మరియు మీ కలలను సాకారం చేసుకోండి. ఇది సేల్ మాత్రమే కాదు %–% ఇది భవిష్యత్తుకు మీ లాంచ్ ప్యాడ్.

నియమ నిబంధనలు వర్తిస్తాయి.


రిలయన్స్ డిజిటల్ గురించి: రిలయన్స్ డిజిటల్ ఇండియాలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్ రిటైలర్, 600కు పైగా నగరాల్లో 650ం పెద్ద సైజ్ రిలయన్స్ డిజిటల్ స్టోర్స్ మరియు 990ం మై జియో స్టోర్స్ ఉ న్నాయి, దేశపు మూల మూలల్లో కస్టమర్స్ కు సేవలు అందిస్తూ, సరికొత్త టెక్నాలజీని అందరికీ అందుబాటు చేస్తోంది. 300 కు పైగా జాతీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్స్, మరియు 5000కు పైగా ప్రొడక్ట్స్ ఉత్తమ ధరలతో, కస్టమర్స్ కు వారి జీవనశైలికి అనుకూలమైన టెక్నాలజీని ఎంచుకోవడంలో కస్టమర్లకు సహాయపడే అతిపెద్ద మోడల్స్ ఎంపిక రిలయన్స్ డిజిటల్ వద్ద ఉన్నది.

# పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరబ్రహ్మాచారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 (సాక్ష్యం న్యూస్):
పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు లో పరీక్షా కేంద్రం కలదని, జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను అనుమతించబడవని తెలిపారు, పరీక్ష జరుగు సమయంలో ఆ ప్రాంతంలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు, పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏసిజి శ్రీరాములు,రూరల్ సీఐ, స్థానిక తాహసిల్దార్ ఆర్టీసీ డిఎం శివప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

## మరింత పకడ్బందీగా తిరుమలలో భద్రత

### ఇవో తదితరులతో సమీక్షించిన డిజిపి
### శ్రీవారిని దర్శించుకున్న హరీష్ కుమార్ గుప్తా

తిరుమల,మే 30(సాక్ష్యం): దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తిరుమలలో భద్రతను బలోపేతం చేయాలని నిర్ణయిచారు. ఎలాంటి అనూహ్య ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండేలా చర్యలపై చర్చించారు. తిరుమల భద్రతపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, తితిదే ఈవో జె.శ్యామలరావు సమక్షంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో తిరుపతి ఎస్పీ, తితిదే ఇన్‌ఛార్జ్ సీవీఎస్‌వో హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు- చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసులు, తితిదే సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు. అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలిసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. తితిదే ఈవో జె. శ్యామలరావు మాట్లాడుతూ.. భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతపై సమీక్ష నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీసుధాకర్‌రెడ్డి, అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, తితిదే అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అంతకుముందు డిజిపి తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం వద్ద అర్చకులు, అధికారులు డీజీపీకి స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి ప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు ,స్వామి ప్రతిమను అందజేశారు. ఆలయ వేదపండితులు రంగనాయకుల మండపంలో ఆయనకు వేదాశ్వీరచనం చేశారు. ఆయన వెంట సీవీఎస్వో వి. హర్షవర్ధన్ రాజు, ఆలయ డిప్యూటీ- ఈవో లోకనాథం తదితరులు హాజరయ్యారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వెల్లడించారు. గురువారం స్వామివారిని 69,019 మంది భక్తులు దర్శించుకోగా 37,774 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.42 కోట్లు- ఆదాయం వచ్చిందని వివరించారు.

## రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

### వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు
### జూన్ 1నుంచి ఆదివారాల్లోనూ పంపిణీ ఏర్పాట్లు
### అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ,మే 30(సాక్ష్యం): ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లే ముఖ్యమని, వారు బాధ్యతతో సరుకులు పంపిణీ చేయాలని,ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. గతంలో కార్డుదారుల కుటు-ంబాలకు కుటు-ంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

## కూటమి అరాచక పాలనకు ఏడాది

### జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన
### జగన్ పిలుపు మేరకుకార్యక్రమాలు: సజ్జల

అమరావతి,మే 30(సాక్ష్యం): రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చనేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు.. గతంలో మామకు వెన్నుపోటు-పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు- పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలిసి సజ్జల ఆవిష్కరించారు.

చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు- పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు- వేసిన ప్రజలకే వెన్నుపోటు- పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటు-దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు- మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం

**ఎఐలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి**

**పివి దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు**

**ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక**

**అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు**

**సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం**

న్యూఢిల్లీ,మే 30(సాక్ష్యం): సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు.




ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు-, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ-.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ- అని అభివర్ణించారు. ఐటీ- పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు- తన లక్ష్యమని వెల్లడించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కడప మహానాడు అద్భుత విజయం

**జిల్లా నాయకత్వమంతా శ్రమించి పనిచేశారు**

**కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం**

**టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన చంద్రబాబు**

అమరావతి,మే 30(సాక్ష్యం): కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు





కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు.తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. మరోవైపు కోనసీమ జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగు తున్నాయి. శనివారం మధ్యాహ్నం గంటలకు ముమ్మిడివరం మండలం సి. హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు-చేసిన హెలిపాడ్‌లో సీఎం దిగనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1:05 గంటలకు కాట్రేనికోన మండలం చెయ్యారులో ఉపాధి హామీ పథకంలో పూడికతీత తీసే ఉపాధి కూలీలతో మాటామంతి నిర్వహిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పలువురు అర్హులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో సమావేశం కానున్నారు. అక్కడే జిల్లాకు సంబంధించి పేదల సేవలో బంగారు కుటుంబ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలో 3:35 గంలకు నియోజకవర్గం లోని టీ-డీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. 5:15 గంటలకు గున్నేపల్లి హెలిప్యాడ్ నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు. జిల్లాలో సుమారు ఐదు గంటల పాటు- సీఎం పర్యటన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు-ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావు, చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు.

# తప్పుల తడకగా టెన్త్ మూల్యాంకనం

- **66,363 మంది విద్యార్థులు రీకౌంటింగ్**
- **మార్కుల తేడాలు బయటపడ్డా దాచారు**
- **విద్యాశాఖ మంత్రి లోకేశ్‌దే బాధ్యత**
- **వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం విమర్శలు**

అమరావతి,మే 30(సాక్ష్యం): రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల మూల్యాంకనం పక్రియను సైతం సమర్థంగా నిర్వర్తించలేని దుస్థితిలో విద్యాశాఖ ఉందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నారాయణ కాలేజీల్లో అడ్మీషన్లు పెంచేందుకు మొక్కుబడిగా మూల్యాంకనం నిర్వహించి, ప్రతిభగల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత అసమర్థతతో తన శాఖను నిర్వర్తిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయింది. హాఫ్ ఇయర్లీ పరీక్షల నుంచి పదో తరగతి పరీక్షల వరకు పేపర్ లీకేజీ జరగకుండా పటిష్టంగా పరీక్షల పక్రియ నిర్వహించలేక ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇటీ-వల నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షల్లోనూ పేపర్ లీక్‌లతో ప్రభుత్వం అభాసుపాలైంది. ఇదిలా ఉంటే చివరికి పేపర్ మూల్యాంకనంలోనూ ప్రభుత్వ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. మార్చి 2025లో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 1,15,874 మంది ఫెయిలయ్యారు. వారిలో 66,363 మంది విద్యార్థులు రీకౌంటింగ్, రీ వేల్యూషన్‌కి దరఖాస్తు చేసుకున్నారు. ఫెయిలైన వారిలో దాదాపు 60 శాతం మంది మా జవాబు పత్రాలను తప్పుల తడకగా మూల్యాంకనం



చేశారని దరఖాస్తు చేసుకోవడం ఎస్సెస్సీ బోర్డు చరిత్రలో ఇదే ప్రథమం. రీవేల్యూషన్, రీకౌంటింగ్ తర్వాత దాదాపు 11 వేల మంది ఉత్తీర్ణులైనట్టు- ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. ఇదంతా చూస్తుంటే మూల్యాంకన విధానం ఎంత లోపభూయిష్టంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. మోక్షిత అనే విద్యార్థినికి సాంఘిక శాస్త్రంలో 21 మార్కులేశారు. రీకౌంటింగ్ కి దరఖాస్తు చేసుకుంటే 84 మార్కులొచ్చాయి. బాపట్లలో మరో విద్యార్థికి సాంఘిక శాస్త్రంలోనే 26 మార్కులొస్తే రీవెరిఫికేషన్ తర్వాత 96 మార్కులొచ్చాయి. ఏలూరులో ఒక విద్యార్థి రాసిన జవాబు పత్రాలన్నీ మూల్యాంకనం చేయకుండా 14 మార్కులే వేశారు. రీ వేల్యూషన్‌లో ఆ విద్యార్థినికి 86 మార్కులొచ్చినట్టు- అధికారులు ప్రకటించారు.రాష్ట్ర చరిత్రలో 22 రోజుల్లోనే పేపర్ మూల్యాంకనం పూర్తి చేశామని కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకుంది. తీరా ఫలితాలు చూశాక విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. తప్పుడు తడకలుగా మూల్యాంకనం చేసి 1,15,874 మంది విద్యార్థులు ఫెయిలైనట్లు- ఫలితాలు ప్రకటించారు. రీవేల్యూషన్ లో 66వేల మందికిపైగా విద్యార్థులు పాసవ్వడంతో ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేని దుస్థితిలోకి వెళ్లిపోయింది. మూల్యాంకనంలో టీ-చర్లకు టార్గెట్లు- పెట్టి వేధించి విద్యార్థుల జీవితాలతో ఈ ప్రభుత్వం ఆడుకునే పరిస్థితి తీసుకొచ్చింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు టీ-చర్లను దోషులుగా చూపించి సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకోవడం దుర్మార్గం. నారాయణ కాలేజీలో అడ్మిషన్లు పెంచుకునే వ్యూహంలో భాగంగానే హడావుడిగా మూల్యాంకనం చేయించినట్టు-గా తెలుస్తోంది. చివరికి మూల్యాంకనంలో లోపాలు తలెత్తడంతో టీ-చర్లను బలిచేశారు. విద్యావ్యవస్థపై కనీస అవగాహన లేకుండా, పర్యవేక్షణ చేయకుండా విద్యార్థుల జీవితాలతో లోకేష్ ఆడుకుంటున్నాడు. మూల్యాంకనంలో జరిగిన తప్పులకు, లోపాలకు మంత్రి లోకేష్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## గిరిజన గ్రామానికి రాచబాట

**ఇచ్చిన హామీ మేరకు రహదారి నిర్మాణం**
**వెల్లడించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అమరావతి,మే 30(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉందని ఆంధప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ



మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు పవన్ పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ఃఎ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఃఓఆకఃఆక పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు-తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## సల్ల తుల్జా భాయ్ రెండోవ వర్ధంతి సందర్భంగా
# అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : మే 30** జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ సల్ల తుల్జా భాయ్ గారి జ్ఞాపకార్థం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి భర్త సల్ల రమేష్ గారికి మరియువారికుటుంబసభ్యులకు అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క టీమ్ సభ్యులకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇప్పుడు యువత సమాజ సేవలో పాల్గొని పది మంది ఆకలి తీర్చాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు మరియు అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు బోట్ల సాయి,పండగ నరేష్,తుంగ సతీష్,సల్ల నరేష్,మహేష్,రాకేష్,మద్దెల కార్తిక్, బింగినర్సింహులు, మ్మద్ యాకూబ్, విక్కీ,గోపాల్, మహమ్మద్మోయిన్, కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే
# యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: మే 30** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. శుక్రవారం రోజున హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, వారు సీఎం గారికి ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే గారికి మరియు ఇంచార్జ్ గారికి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# ఆలయానికి శరగోపురం బహుకరించిన అంకమ్మ



**ఖానాపురం మే30( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి అంకమ్మ వెండి శరగోపురం బహుకరించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ,అంజనేయస్వామి అలయంలో ఎన్నో ఏళ్ళుగా సేవలు అందించిన సుంకరి అంకమ్మ స్వామి వారి మీద భక్తితో రూ40వేలు విలువ చేసే వెండి శరగోపురం ను దేవాలయ ఛైర్మన్ గొల్లపూడి సుబ్బారావు ,అర్చకులు శివప్రసాద్ శాస్త్రిల సమక్షంలో దేవాలయానికి అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి ,అంజనేయస్వామిల అనుగ్రహం ఎల్లవేళలా దాత పై ఉండాలని ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు ప్రసాదించాలని స్వామి వారిని ప్రార్థిస్తూ అర్చకులు శివప్రసాద్ శాస్త్రి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో వేములపల్లి కళావతి , జయశ్రీ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



**సాక్ష్యం( పాపన్నపేటమే 30)** పాపన్నపేట టౌన్ బిజెపి అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య కుమారుడు వివాహానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం పాపన్నపేటలో మంజీరా గార్డెన్ లో సుంకరి కిష్టయ్య కుమారుడు బీజేవైఎం జిల్లా లీగల్ కో కన్వీనర్ సతీష్,స్వర్ణలత వివాహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందులో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్,నాయకులు బి.కొండ రాములు,సంతోష్ చారీ,ప్రసాద్,లక్ష్మణ్,భాగయ్య తో పాటు తపస్ జిల్లా నాయకులు చల్ల లక్ష్మణ్.సుంకరి సాయిలు,మార్గం రాజు తదితరులు ఉన్నారు.

# నగరంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, అలంకార్ జంక్షన్ హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టి ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిదిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లరు, మత ఘర్షణలు జరుగకుండా తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహాకారం అందిస్తూ , ప్రజలకు శాంతి భద్రతల పై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ షేక్ సలీమా. ఆర్. ఏ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింహరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్, రవికుమార్ మాహిర్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైవింగ్ పనులను పరిశీలించిన
# కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ మే 30 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలోని సెయింట్ జేవియర్స్ స్కూల్ దగ్గర జరుగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను డి.ఇ. ప్రశాంతి, ఏ.ఈ. వరుణ్ తో కలిసి పనులను పరిశీలించారు. పనులలో నాణ్యతను పాటించాలని, వర్షాకాలం ప్రారంభమైతున్న దృశ పనులను తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో రామారావు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యము కొనుగోలు వేగంగా పూర్తి చేయాలి



**ఖానాపురం మే30 ( సాక్ష్యం న్యూస్ ) :** వర్షాకాలం తరిమికొస్తుందని మండల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని ఖానాపురం సోసైటీ పర్సన్ ఇంఛార్జీ ఛైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ సూచించారు. శుక్రవారం ఖానాపురం మండల కేంద్రంలోని మార్కెట్ సబ్ సెంటర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలులో ఆలస్యమైందని ,కాంటాలు పూర్తి చేసి ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఆంజనేయులు డైరెక్టర్ వేములపల్లి సునీత ,సోసైటి సిబ్బంది రాజు ,వినయ్ ,వీరేష్ ,మాజీ ఎంపిటిసిలు పోడ పూలు,మద్రి కవిత పాల్గొన్నారు.

# డీసీపీ జనార్ధన్ సేవలు స్ఫూర్తిదాయకం



**వరంగల్ మే30( సాక్ష్యం న్యూస్ ) :** క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ తెలిపారు. శనివారం డీసీపీ గా పదవీ విరమణ చేస్తున్న క్రైమ్స్ డీసీపీ బి. జనార్ధన్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఎస్ ఐగా పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హెూదా పదవీవిరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి నేటి తరం పోలీసులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## కాలం చెల్లిన విత్తనాలు విక్రయించరాదు ఏవో

**సాక్ష్యం (పాపన్నపేట మే 30)** ఎరువుల విత్తన దుకాణాలు తనిఖీ పాపన్నపేట మండలం లో మండల వ్యవసాయ అధికారి పి.నాగ మాధురి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ గారు, ఏ ఈ ఓ జనార్ధన్ తనిఖీ నిర్వహించడం జరిగింది. కాలం చెల్లిన విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మకం చేయరాదు. బిల్లు తప్పనిసరిగా రైతుకి అందించాలి. బిల్లు లేకుండా విత్తనం అమ్మరాదు. డీలర్స్, వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ పాల్గొన్నారు.

# ధాన్యం ఎగుమతులు దిగుమతులలో వేగం పెంచాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట మే 30( సాక్ష్యం న్యూస్ ) :** వర్షభావ పరిస్థితుల నేపధ్యంలో కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం ఎగుమతులు, మిల్లర్ల వద్ద దిగుమతులు త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. నర్సంపేట డివిజన్ లోని ధాన్యం కొనుగోలు సెంటర్ , రైస్ మిల్లులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం సందర్శించారు. ఈ ఆకస్మిక సందర్శనలో భాగంగా నర్సంపేటలోని వినాయక రైస్ మిల్ చలపర్తి, హరి రైస్ మిల్ రాజుపేట , గోపికృష్ణ రైస్ మిల్లు ద్వారక లను సందర్శించి మిల్లు సామర్థ్యాన్ని తనిఖీ చేశారు. మిల్లు కు వచ్చిన ధాన్యం లోడ్ ను త్వరగా దించుకోవాలని మిల్లర్లకు సూచించారు. అలాగే ఖానాపురం మండలంలోని రాగంపేట పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించారు. ఇందులో భాగంగా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి 17 లోపు మాయిచర్ వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు త్వరగా తరలించే ప్రయత్నం చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన రైతులు నష్టపోకుండా చూడాల్సిందిగా సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి, డి సి ఎస్ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ మిల్లుల యజమాన్యం సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన బంగారు మైసమ్మ తల్లి దేవాలయం

– భారీగా హాజరుకానున భక్తులు
– అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వహకులు



**కోదాడ మే 30 ( సాక్ష్యం)** అనంతగిరి మండలం గోల్ తండా గ్రామంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే బంగారు మైసమ్మ తల్లి జాతరకు ఆలయం ముస్తాబయింది. గిరిజనుల ఆరాధ్య దైవమైన ఈ జాతరకు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు. తెల్లవారుజామునుండే పూజా కార్యక్రమాలతో జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వహకులు పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు...

# చెక్ డ్యాం మరమ్మతులు పూర్తి చేయాలి

– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి




**కోదాడ మీ 30 (సాక్ష్యం)** చెక్ డ్యాం మరమ్మత్తుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చనుపల్లి గ్రామ శివారులో పాలేరు వాగు పై నిర్మించి ప్రమాదపు అంచున ఉన్న చెక్ డ్యాం ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చనుపల్లి పాలేరు వాగు ఉప్పొంగి చాలా నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. వరద ఉధృతి కారణంగా చెక్ డ్యాం కింద ఉన్న రైతుల పొలాలకు భారీ ఎత్తున గండ్లు పడి పంటలు కొట్టుకుపోయి భారీ నష్టం జరిగింది. ఆ గండ్లకు వెంటనే మరమ్మతులు చేపిస్తామని అధికారులు చెప్పినప్పటికీ,వర్షాకాలం వస్తున్నా నేటి వరకు పనులు మొదలు పెట్టలేదని ఆయన ఆరోపించారు. పంట పొలాలకు నీరు అందించేందుకు వ్యవసాయ భూమి లోపల వేసిన పైపులు సైతం ఇటీవల వచ్చిన వరదలకు పైకి తేలి కనబడుతున్నవని,డ్యాం కింద ఉన్న రైతులకు రాబోయే కాలంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు మేలు జరిగేలా ఆగండ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపికైన లక్ష రూపాయల లోపు లబ్ధిదారులకు జూన్ -02 నుంచి మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 30 మే** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, మంజూరిపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం పై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించనైనది. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, చే ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నిబంధనలు మేరకు అతి త్వరలో పంపిణీ చేయాలని తక్షణమే పంపిణీ చేయాలని, ఎంపీడీవోలు ను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక అయిన రాజీవ్ యువ వికాసం లక్ష రూపాయల లోపు లబ్ధిదారులకు జూన్ -02 నుంచి మంజూరి పత్రాలు అందజేయడం జరుగుతుందని దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి విద్యార్థులకు 1, 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మే 30( సాక్ష్యం న్యూస్ ) :**2025-26 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలోని అర్హులైన యస్.సి. విద్యార్థిని విద్యార్థులనుండి బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ యందు 1వ తరగతి (డే స్కాలర్) మరియు 5 వ తరగతి (రెసిడెన్షియల్) లలో ప్రవేశములకై షెడ్యుల్డు కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని ఎస్ సి డెవలప్ మెంట్ కార్పొరేషన్ శుక్ర వారం ఒక ప్రకటనలో వెల్లడించింది. విద్యార్థులు మహబూబునగర్ జిల్లాకు చెందిన వారై ఉండవలెను. తల్లి తండ్రుల వార్షిక ఆదాయము పట్టణ ప్రాంతాలవారికి రూ.2.00 లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలవారికి రూ.1.50లక్షలకు మించని వారై ఉండవలెను. దరఖాస్తు ఫారము సమర్పించునపుడు దిగువ చూపిన దృవపత్రములు జతపరచి తేది:16.06.2025 లోగా అన్ని కార్యాలయ పనిదినములలో ఉపసంచాలకులు (షె.కు. అభివృద్ధి శాఖ), మహబూబునగర్ జిల్లా వారి కార్యాలయమునందు సమర్పించవలెను. అలాగే ప్రతి కుటుంబము నుండి ఒక్కరికి మాత్రమె అర్హత కలదు. 1వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులము, ఆదాయము,స్థానిక/రెసిడెన్స్ తదితర ధ్రువ పత్రములు మీ సేవా నుండి పొందినవి, పుట్టిన తది సర్టిఫికేటు (01.06.2019 నుండి 31.05.2020 ల మధ్య జన్మించినవారై ఉండవలెను) రెవెన్యు / మున్సిపల్ అథారిటీ ద్వారా జారి చేసినది, ఆధార్, రేషన్ కార్డు ప్రతులు గజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసినవి, విద్యార్థి (2) పాస్పోర్టు సైజు ఫొటోలతో కలిపి సమర్పించవలెను. మరియు 5 వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కులము, ఆదాయము,స్థానిక/రెసిడెన్స్ తదితర ధ్రువ పత్రములు ధ్రువ పత్రములు మీ సేవా నుండి పొందినవి, 4వ తరగతి పాసైన బోనఫైడు సర్టిఫికేటు (ఒరిజినల్) పాఠశాల ప్రధానాచార్యుడు జారి చేసినది,ఆధార్, రేషన్ కార్డు ప్రతులు గజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసినవి, విద్యార్థి (2) పాస్పోర్టు సైజు ఫొటోలతో కలిపి సమర్పించవలెను. ఇతర సమాచారము మరియు దరఖాస్తు ఫారము కొరకు ఉప కార్యాలయమునందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన కార్యాలయపు పోను నెంబరు: 08542-220020.

# సన్న రకం వడ్లకు బోనస్: కలెక్టర్

- గతంలో కంటే ఈ సీజన్లో సుమారు 30,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు
- ఈ రబీ సీజన్లో 2.90.414 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు
- 69,800 మంది రైతులకు ప్రయోజనం - 555.79 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు
- 236 కేంద్రాలు కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది - కొనుగోలు చేసిన ధాన్యానికి వేగంగా డబ్బులు చెల్లించడం లక్ష్యం
- రైతులు ఆర్థికంగా బలోపేతం - వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా విశేష కృషి
- ధాన్యం సేకరణ, రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలపై రైతులు సంతృప్తి
- జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల, సేకరణ,రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది
- శుక్రవారం పాపన్నపేట మండలంలో మిన్పూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలులికేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 30 మే** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని కొనుగోలు చేసిన డబ్బులు త్వరితగతిన చెల్లించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం పాపన్నపేట మండలంలో మిన్పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా, రైతులు తమ ధాన్యాన్ని త్వరగా అమ్మగలుగుతున్నారు. అని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు రవాణా సంబంధిత విషయాల్లో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2023-24 సీజన్లో ఈరోజు వరకు 2,62,286 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 464.35 కోట్లు చెల్లింపులు జరిగాయని 53,439 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు.ఈ సంవత్సరం రబీ సీజన్లో 30-5-2025 వ తేదీ నాటికి జిల్లాలో 2,90,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 555.79 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 69,800 మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు. పూర్తిస్థాయిలో జిల్లా , యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ

# డిమాండ్లతో కూడిన వినతిపత్రంను కలెక్టర్‌కి అందజేత

- మెమొరండంను నరసింహులు, టి పద్మ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి





**గద్వాల సాక్ష్యం న్యూస్ 30 మేద:** గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెఏసి మెమోరాండంను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి,యం,సంతోష్ కి అడిషనల్ కలెక్టర్ కి సమర్పించడం జరిగింది.

జి,నరసింహులు తెలంగాణ ఉద్యమ పోరాట త్యాగాల చరిత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం1967 నుండి 1968 లోగా మొదలైన ముల్కి ఉద్యమం నుండి 2014 వరకు సాగిన పోరాటాల ఫలితంగా సిద్ధించింది. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో యువ కిశోరాలు 369 మంది మరియు మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా వీరులు అమరులైనారు.ఈ అమరుల ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు ఛిద్రరమైపోయినాయి. ఆర్థికంగా,ఆరోగ్యంగా, వృత్తిపరంగా, నష్టపోయినారు.కావున ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది కావున మా డిమాండ్స్ నెరవేరుస్తారని ఆకాంక్షిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం.

**మా ""డిమాండ్లు""**

1,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి

2,తెలంగాణ ఉద్యమకారులకు 2500 గజాల ఇంటి స్థలముతో పాటు నాలుగు గదులు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

3,తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30,000 రూపాయలు గౌరవేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి

4,మలిదశలో అమరులైన 1200 మంది లో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా మిగిలిన కుటుంబాలకు 10 లక్షలు నగాలు ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలి తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

5,అమరవీరుల సాంస్కృతి వనం ను 100 ఎకరాలల్లో ఏర్పాటు చేయాలి

6,ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి

7,తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలి

8,ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారు

9,ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగులలో రాజకీయాలలో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలి

10,ఉద్యమకారులు ఆర్థికంగా,మానసికంగా, అన్ని రకాలుగా నష్టపోయి చేసుకునే వృతులు, పనులు పోయినాయి. కనుక వారికి 50 శాతం సబ్సిడీతో కూడిన ఒక కోటి రూపాయల వ్యాపారం నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలి.

11,తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగం,ఉపాధి,అవకాశాలు కల్పించాలి. సాంస్కృతిక పాలసీని ప్రకటించాలి.

12,తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలి.

13,ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.ఈ కార్యక్రమంలో టి,పద్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ - రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్
- పంటల సాగుకు రైతులకు కలెక్టర్ సూచనలు - పత్తి పంట దిగుబడి పై కలెక్టర్ ఆరా





**నాగర్ కుర్మూల్, సాక్ష్యం న్యూస్ 30 మే** రైతులు లాభదాయక పంటలవైపు ద్రుష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ రైతులకు సూచనలు చేశారు.ముందస్తు రుతుపవనాలు రావాడంతో వ్యవసాయ పనులను ప్రారంభించిన రైతుల,పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం నాగర్ కర్నూల్,వ్యవసాయ క్లస్టర్ పరిధిలో దేశీ ఇటిక్యాల గ్రామంలో రైతు రమేష్ రెడ్డి తన 5 ఎకరాల పొలంలో కొనసాగుతున్న పత్తి విత్తనాలు నాటుతున్న వ్యవసాయ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల నుండి పంట దిగుబడి,సాగుకు వినియోగిస్తున్న పత్తి విత్తనాల రకము, విత్తనాలు,మందుల కొనుగోలు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఎకరానికి పండిస్తున్న పంట దిగుబడి లాభదాయకంగా సాగాలంటే వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన సలహాలు సూచనలను తీసుకోవాలని,రైతులకు తమ పంటలను లాభదాయకంగా ఎలా సాగు చేయాలి అనే వ్యవసాయ మెలకువలను పాటించడంతోపాటు అధికంగా క్రిమిసంహారక మందులు వాడకూడదని వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ లాభదాయకంగా పంట దిగుబడిని సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.పత్తి పంటతోపాటు లాభదాయక పంటలు,ఆయిల్ ఫామ్ పంట సాగు తో పాటు హార్టికల్చర్ పంటలను కూడా సాగు చేయాలని, ఆయిల్ ఫామ్,పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని కొనుగోలు కూడా రైతు పొలం దగ్గరికి వచ్చి చేస్తుందని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతు రమేష్ రెడ్డి గత సంవత్సరం పండించిన పత్తి పంట దిగుబడిని జిల్లా కలెక్టర్ కు తెలుపుతూ ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని,వ్యవసాయ పనులకు అయిన ఖర్చులకు మినహాయిస్తే 50% లాభం వచ్చిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్,ఏ.డి పూర్ణచంద్రారెడ్డి,మండల వ్యవసాయ అధికారి రాజు,రైతులు కృష్ణారెడ్డి బాల్రెడ్డి నిరంజన్ తదితరులు ఉన్నారు.

# జూన్ 4 నుంచి శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

- కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



**నాగర్ కర్నూల్, సాక్ష్యం న్యూస్ 30 మే** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురంలోని పురాతన శ్రీరంగనాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 4నుంచి 7 వరకు నిర్వహించనున్నారు.శుక్రవారం బ్రహ్మోత్సవ వేడుకల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ధర్మకర్త రంగాచార్యులు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జూన్ 4న అభిషేకం, తిరుమంజనం,విశ్వక్సేన ఆరాధన,పుణ్యావచనం రక్షా బంధనం,అంకురార్పణ,5న అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం,గురుడ ముద్ద,దేవతాహ్వానం,భేరీ పూజ,6న శ్రీ గోదా రంగనాయకస్వామి కల్యాణం, సాయంత్రం రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 7న మహా పూర్ణాహుతి,చక్రస్నానం, దేవతోద్వాసన, ద్వాదశరాధన, ధ్వజారోహణం, కుంభ ప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి,వినోదాచార్యులు, గంధం ప్రసాద్,చంద్ర నారాయణ,వరదయ్య, దురెడ్డి రవీందర్ రెడ్డి,మారం మాధవ్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, మల్లికార్జున్,టీవీ రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా షీ టీం పోలీసులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 30 మే** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని పసుపుల శ్రీ గురుదత్త దేవాలయం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు మహిళలకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైన మానసికంగా శారీరకంగా బాధపెట్టిన ధైర్యంగా నారాయణపేట షి టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తుల పై జట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆసులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి ఇవ్వాలని షి టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులలో రక్తహీనతను అరికట్టాలి

- గర్భవతుల ప్రసవ ప్రణాళికను సిద్ధంచేయాలి
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కెవి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్, సాక్ష్యం న్యూస్ 30 మే** గర్భవతులకు 12 వారాల తర్వాత ప్రసవ ప్రణాళికను తయారుచేసి అమలు పరచాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆశ,నోడల్ పర్సన్స్ లకు కు సూచించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటరీలోని మినీ సమావేశ భవనంలో జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడంలో కుటుంబ సభ్యుల సహకారం సహకారం తీసుకోవాలన,గర్భవతులు ప్రతిరోజు ఐరన్ ఫోలిక్ మరియు కాల్షియం మాత్రలు కచ్చితంగా వేసుకునే విధంగా గర్భవతికి భర్తకు కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని, గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం వల్ల ముందస్తు ప్రసవాలు,గర్భ స్రావాలను,తక్కువ బరువుతో శిశుజననాలను అరికట్టవచ్చన్నారు. హైరిస్కు గర్భవతులను సురక్షిత మాతృత్వం పొందే వరకు వైద్యాధికారులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆశ నోడల్ పర్సన్స్ కిసూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డా.రవికుమార్, ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, రేనయ్య, మంగమ్మ, శివ కుమార్, కోట్రనిరంజన్, జిల్లాలోని ఆశ, నోడల్ పర్సన్ లు పాల్గొన్నారు.

# బెస్ట్ అవలేబుల్ స్కూల్‌కు దరఖాస్తుల స్వీకరణ

- జూన్ 26 లాటరీ పద్ధతిలో ఎంపిక

**నిజామాబాద్ కలెక్టరేట్, సాక్ష్యం న్యూస్ 30 మే** 2025-26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 102 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 101 సీట్లు ప్రవేశాల కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ/విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సోషల్ వెల్ఫ ర్ ఈడీ తెలిపారు. 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 102 సీట్ల ను ఎస్సి గూప్-%×% (7), గూప్-%××% (61), గూప్-%×××% (34) సీట్లు కేటాయించారు. 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 101 సీట్ల ను గూప్-%×% (7), గూప్-%××% (60), గూప్-%×××% (34) గా సిట్లను కేటాయించారు. 1వ తరగతి లో దరఖాస్తు చేయు విద్యార్థినీ/విద్యార్థులు జూన్ 1, 2019 నుంచి మే 31, 2025 మధ్యలో జన్మించిన వారై ఉండవలెను.

దరఖాస్తు చేయు విద్యార్థినీ/విద్యార్థుల తల్లిదండుల/ సంరక్షకుల వార్షికాదాయము గామీణ పాంతంలో రూ. 1. 50 లక్షలు, పట్టణ పాంతంలో రూ.2 లక్షలు లకు మించరాదు. 5వ తరగతి లో దరఖాస్తు చేయు విద్యార్థినీ/ విద్యార్థులు 4వ తరగతి బోనఫైడ్, పోగెస్ కార్డు జిరాక్స్ ను తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచవలెను. వీటితో పాటు కుల ధృవీకరణ పత్రము (తహశీల్దారు ద్వారా జారీ చేసినది). ఆధాయ ధృవీకరణ పత్రము (01-04-2025 తదుపరి నుండి తహశీల్దారు ద్వారా జారీ చేసినది). నేటివిటీ ధృవీకరణ పత్రము (తహశీల్దారు ద్వారా జారీ చేసినది). పుట్టిన తేది ధృవీకరణ పత్రము (తహశీల్దారు/ మున్సిపాలిటీ/మున్సిపాల్ బోర్డ్ ద్వారా జారీ చేసినది). ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలు తప్పనిసరిగా గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించవలెను. పైన తెలిపిన ధృవ పత్రములలో దేనినైన జతపర్చనిచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి, నిజామాబాద్ లో జూన్ 16, 2025 సాయంత్రం 5.00గం.ల లోపు సమర్పించవలెను. నిర్ణీత కాల వ్యవధి తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. జూన్ 20, 2025న జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యములో లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారని తెలిపారు.

# వన్డే చరిత్రలో ఇంగ్లాండ్ అరుదైన ఘనత

అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత




సాధించింది. గురువారం బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్ డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు. అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్‌తో తొలి మ్యాచ్ లోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్ రికార్డ్‌లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది.

అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది.
ఈక్రమంలోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్ రికార్డ్‌లు సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాబెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్ డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు. అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్‌తో తొలి మ్యాచ్ లోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్ రికార్డ్‌లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది.



## సీఎస్‌కే వదిలేసే ఆటగాళ్ల జాబితా సిద్ధం

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీవ్రంగా నిరాశపరిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్‌కే లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టింది. భారీ విజయంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన సీఎస్‌కే ఆ తర్వాత వరుస పరాజయాలతో చతికిల పడింది. 14 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరకపోవడం ఇదే తొలిసారి. బ్యాటింగ్ వైఫల్యంతో పాటు గాయాల బెడద ఆ జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్, రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్‌తో పాటు ధోనీ వైఫల్యం సీఎస్‌కే కొంపముంచింది. కెప్టెన్ రజత్ పటీదార్ గాయంతో టోర్నీకి దూరమవ్వడం కూడా సీఎస్‌కేకు నష్టం చేసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో సీఎస్‌కే జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నలుగురి ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే అతను కూడా జట్టుకు దూరం కానున్నాడు. రిటైర్మెంట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, మరో ఐదు నెలల తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని ధోనీ చెప్పాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాహుల్ త్రిపాఠిని సీఎస్‌కే రూ. 3.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో కీలకమవుతాడని సీఎస్‌కే భావించగా.. అతను 5 మ్యాచ్‌ల్లో 11 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటు కూడా కోల్పోయాడు. సీఎస్‌కే విడుదల చేసే ఆటగాళ్ల జాబితాలో రాహుల్ త్రిపాఠి తొలి స్థానంలో ఉంటాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో దీపక్ హుడాను సీఎస్‌కే రూ. 1.70 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ అతను 7 మ్యాచ్‌ల్లో 6.20 సగటుతో 31 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వరుసగా అవకాశాలు ఇచ్చినా.. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. లోకల్ ప్లేయర్, పేస్ ఆల్‌రౌండర్ అని రూ. 1.25 కోట్లకు కొనుగోలు చేసిన విజయ్ శంకర్ కూడా జట్టుకు భారంగా మారాడు. 6 మ్యాచ్‌ల్లో 118 పరుగులే చేశాడు. జిడ్డు బ్యాటింగ్‌తో అభిమానులను విసిగించాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. విజయ్ శంకర్‌కు కూడా సీఎస్‌కే ఉద్వాసన పలకనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన రవిచంద్రన్ అశ్విన్ కూడా చేతులెత్తేసాడు. సుదీర్ఘం కాలం తర్వాత సీఎస్‌కేలోకి రీఎంట్రీ ఇచ్చిన అశ్విన్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని అంతా భావించారు. కానీ అతను 9 మ్యాచ్‌ల్లో 9.13 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్‌ను కూడా సీఎస్‌కే వదిలేసే అవకాశాలు ఉన్నాయి.అనామక ప్లేయర్‌గా ఈ సీజన్ ఆడిన ధోనీ.. రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడంతో జట్టును నడిపించాడు. 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. అయితే అతని జిడ్డు బ్యాటింగ్ కొన్ని మ్యాచ్‌ల్లో సీఎస్‌కే విజయవకాశాలు దెబ్బతీసింది.

## ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ లో వరల్డ్ రికార్డ్

### జ్యోతి యర్రాజీ వరుసగా రెండో స్వర్ణం

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భారత్ అదరగొడుతోంది. గురువారం ఒక్కరోజే భారత అథ్లెట్లు మూడు స్వర్ణాలు సాధించగా, మొత్తం ఆరు పతకాలు వచ్చాయి. తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి వరుసగా రెండో స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే, జ్యోతి యర్రాజి, కుంజా రజితతో కూడిన భారత మహిళల రిలే జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. లాంగ్ జంప్ లో అన్సీ సోజన్ రజతం నెగ్గగా, శైలిసింగ్ కాంస్య పతకం సాధించింది. భారత పురుషుల రిలే టీమ్ రజతం నెగ్గింది.విశాఖకి చెందిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో సత్తా చాటుతూ వరుసగా రెండో స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ లో జ్యోతి యర్రాజీ బంగారం ఒడిసిపట్టింది. కేవలం 12.96 సెకన్లలో ముగించి రికార్డ్ టైమింగ్ తో స్వర్ణం కొల్లగొట్టింది. 2022లో చైనాకు చెందిన సున్ యువీ, 1998లో కజకిస్తాన్‌కు చెందిన ఓల్గా షిషిజినాల పేరిట ఉన్న




13.04 సెకన్ల ఛాంపియన్‌షిప్ రికార్డును జ్యోతి యర్రాజీ బద్దలుకొట్టింది. కాగా, 2023లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో జ్యోతి యర్రాజి స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ ను కేవలం 13.09 సెకన్లలో పూర్తి చేసింది. ఈ విభాగంలో 2 లేక అంతకంటే ఎక్కువసార్లు స్వర్ణం సాధించిన అయిదో మహిళా అథ్లెట్‌గా నిలిచింది. పథకం గురించి, స్వర్ణం గురించి ఆలోచిస్తే కంగారు మొదలువుతుంది. అందుకే బెస్ట్ టైమింగ్ తో లక్ష్యాన్ని పూర్తిచేయడంపై ఫోకస్ చేయడంతో ఇది సాధ్యమైందని స్వర్ణం నెగ్గిన తరువాత జ్యోతి అన్నారు.

## చేపలు పడుతూ ఎంజాయ్ చేస్తున్న మహి

ఐపీఎల్ 2025 (ఇండియన్ ప్రీమియర్ లీగ్) నుండి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అనంతరం కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోని తన స్వస్థలం రాంచీకి వెళ్లాడు. ఇప్పుడు మహికి సంబంధించి ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తన ఫాం హౌజ్



లో ధోనీ చేపలు పడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. అయితే ధోనీ ఐపీఎల్ నుంచి నిష్క్రమించిన తర్వాత తన రిటైర్మెంట్ గురించి ఎదురైన ప్రశ్నకు సమాధానం ఇస్తూ..తాను రాంచీకి వెళ్తానని అక్కడే చాలా సమయం గడుపుతానంటూ చెప్పుకొచ్చాడు. అన్నట్లుగా ధోనీ రాంచీలోని తన ఫాంహౌజ్ కు వెళ్లాడు. ధోనీకి కాస్త సమయం దొరికితే చాలు తన ఫాంహౌజ్ లో వాలిపోతుంటాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమించగానే, మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ గురించి చర్చ చాలా తీవ్రంగా మారింది. ధోనీ తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ అనుకున్నారు. అయితే, ఇప్పటివరకు అలాంటి అధికారిక సమాచారం ఏదీ బయటకు రాలేదు. పదవీ విరమణ విషయంపై ధోని మాట్లాడుతూ... రాబోయే 4-5 నెలలు వేచి ఉండి కష్టపడి పనిచేస్తానని చెప్పాడు. దీని తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటానని తెలిపాడు.

## మ్యాచ్‌లో ప్రీతి జింటా రియాక్షన్ వైరల్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్వాలిఫైయర్-1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు పంజాబ్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించి నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ముల్లంపూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. లీగ్ దశలో రాణించిన బ్యాటర్లు, కీలకమైన క్వాలిఫయర్ 1లో నిరాశపరచడంతో జట్టుకు భారీ ఓటమి తప్పలేదు. దీంతో పంజాబ్ కింగ్స్ కో-ఓనర్ ప్రీతి జింటా చాలా నిరాశకు లోనయ్యారు. ఆమె రియాక్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.టాస్ గెలిచి %=జదీ% కెప్టెన్ రజత్ పాటిదార్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్‌లో పవర్ ప్లేలోనే దాదాపు ముగిసింది. పవర్ ప్లేలో ప్రియాన్ష్ ఆర్య (7), ప్రభ్ సిమ్రన్ సింగ్ (18), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (2) పెవిలియన్ చేరుకున్నారు. జోష్ ఇంగ్లీష్‌ను జోష్ హేజెల్‌వుడ్ ఔట్ చేశాడు దాంతో 38 పరుగులకు పంజాబ్ పవర్ ప్లేలోనే నాలుగో వికెట్ సైతం కోల్పోయింది. పంజాబ్ ఏ దశలోనూ కోలుకోలేదు.ఆ తర్వాత నేహాల్ వధేరా (8), శశాంక్ సింగ్ (3) సైతం తమ వికెట్లు సమర్పించుకున్నారు. ఈ పరిస్థితుల్లో పంజాబ్ కింగ్స్ ముషీర్ ఖాన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా దించింది. కానీ తను ఖాతా తెరవకుండానే డకౌటై వెనుదిరిగాడు. మార్కస్ స్టోయినిస్ (26), అజ్మతుల్లా ఒమర్జై (18) కొద్దిసేపు పరుగులు చేసేందుకు ప్రయత్నించారు. ఆర్సీబీ స్పిన్నర్ సుయాష్ శర్మ వేసి బంతిని అంచా వేయలేకపోవడంతో స్టోయినిస్ బౌల్డ్ అయ్యాడు. దాంతో పంజాబ్ పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. అతికష్టమ్మీద పంజాబ్ స్కోరు 100 దాటించారు. క్వాలిఫైయర్ లాంటి పెద్ద మ్యాచ్‌లో పంజాబ్ జట్టు కేవలం 101 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా క్వాలిఫయర్, నాకౌట్ లాంటి కీలక మ్యాచ్ లలో అత్యల్ప స్కోరులో నాలుగో స్థానంలో పంజాబ్ నిలిచింది.ఈ సీజన్‌లో జట్టు విజయాలు చూసి ప్రీతి జింటా మురిసిపోయారు. ప్రతి మ్యాచ్‌లో స్టేడియంలో




కనిపించిన ఆమె చాలా సంతోషంగా కనిపించారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ కీలక విజయాలు సాధించి, అనూహ్యంగా 10 ఏళ్ల తరువాత క్వాలిఫయర్స్ కు, 11 ఏళ్లకు క్వాలిఫయర్ 1కు చేరింది. కానీ క్వాలిఫైయర్-1లో వీరి ఆట చూస్తే.. పాయింట్స్ టేబుల్ టాపర్‌గా జట్టు ప్రదర్శనలా ఎవరికీ అనిపించలేదు. ఈ మ్యాచ్‌లో కెమెరామ్యాన్ ప్రీతి జింటాను పలుమార్లు చూపించగా, జట్టు ప్రదర్శనతో ఆమె ఎంతో నిరాశ చెందినట్లు స్పష్టంగా కనిపించింది.పవర్ ప్లే తర్వాత సుయష్ శర్మ బౌలింగ్ చేయడానికి రెడీ అయ్యాడు. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ అతడి నుంచి బాల్ తీసుకుని తిరిగి యశ్ దయాల్‌కు మరో ఓవర్ ఇచ్చాడు. సుయష్ శర్మకు తర్వాత 9వ ఓవర్ ఇచ్చారు. ఈ ఓవర్‌లో అతను 2 కీలక వికెట్లు తీశాడు. అతను రెండవ బంతికి శశాంక్ సింగ్ (3)ని బౌల్డ్ చేసి, ఐదవ బంతికి ముషీర్ ఖాన్ (0)ని ఎల్బీడబ్ల్యూ చేశాడు. తన తరువాతి ఓవర్‌లో మార్కస్ స్టోయినిస్ (26)ని కూడా బౌల్డ్ చేశాడు. సుయష్ శర్మ 3 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. హేజెల్‌వుడ్ 3 ,యశ్ దయాల్ 2 వికెట్లు తీశారు. 102 పరుగుల లక్ష్యాన్ని %=జదీ% 10 ఓవర్లలో ఛేదించి నాలుగోసారి ఐపీఎల్ ఫైనల్ చేరుకుంది. ఫిల్ సాల్ట్ 56 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

## పంజాబ్ బ్యాటింగ్ పై దిగ్గజ క్రికెటర్ మండిపాటు

ఐపీఎల్ క్వాలిఫయర్ 1 రంజుగా సాగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. లీగ్ దశలో తిరుగులేని విజయాలతో దూసుకెళ్లి, టాప్ పొజిషన్ లో నిలిచిన పంజాబ్ కింగ్స్ .. తమ పాత తరహా ఆటనే మరోసారి పునరావృతం




చేసింది. ముఖ్యంగా నిర్లక్ష్య పూరిత బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశ పరిచింది. తాజాగా పంజాబ్ బ్యాటర్ల శైలిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తూర్పార పట్టాడు. క్వాలిఫయర్ 1 లాంటి మ్యాచ్ లో ఇలాంటి బ్యాటింగ్ ప్రదర్శనను అస్సలు ఎక్స్పెక్ట్ చేయలేదని వాపోయాడు. తమ షాట్లతో బ్యాటర్లు సూసైడ్ లాంటి ఆటతీరును ప్రదర్శించాడని ధ్వజమెత్తాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటవగా, ఆర్సీబీ కేవలం పది ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి ఫైనల్లోకి అర్హత సాధించింది. ఈ టోర్నీలో ఆర్సీబీ నాలుగోసారి ఫైనల్ కు చేరగా, 9 ఏళ్ల తర్వాత ఈ ఘనతను సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ బౌలర్లు అనవసరమైన దూకుడు షాట్లతో వికెట్లు పారేసుకున్నారు. ఆరంభంలో యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి బంతిని కొట్టడంతో ప్రారంభమైన వికెట్ల పతనం అలా అలా సాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రభ్ సిమ్రాన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, జోష్ ఇంగ్లిస్ పేసర్ల బౌలింగ్ లో స్లాగ్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. నిజానికి నాలుగో ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయిన దశలో బాధ్యతా రహితమైన షాట్ ఆడి, శ్రేయస్ వికెట్ పారేసుకున్నాడని గావస్కర్ మండిపడ్డాడు. ఇక సుయాశ్ శర్మ సంధించిన గూగ్లీలను రీడ్ చేయడంలో విఫలమైన బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. ఈ మ్యాచ్ లో చెరో మూడు వికెట్లతో జోష్ హేజిల్ వుడ్, సుయాష్ సత్తా చాటారు. ఇక అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు గాను సుయాశ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టేబుల్ టాపర్ గా నిలిచి, టాప్-2లో ప్లేస్ దక్కించుకున్నందుకుగాను పంజాబ్ కు ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ దక్కనుంది. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో విజయం సాధిస్తే, ఎంచక్కా ఫైనల్ కు చేరుకోవచ్చు. అక్కడ ఆర్సీబీతో ప్రతీకార మ్యాచ్ ఆడొచ్చు. ఐపీఎల్లో ప్లే ఆఫ్ మ్యాచ్ ల ద్వారా టాప్ - 2లో నిలిచిన జట్లకు ఫైనల్ చేరేందుకు రెండు అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాన్ని అయినా సద్వినియోగం చేసుకోవాలని పంజాబ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇక ఈనెల 30న అంటే శుక్రవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్ 2కి అర్హత సాధిస్తుంది. అక్కడ పంజాబ్ తో మ్యాచ్ ఆడుతుంది. ఏదేమైనా అద్భుత ఆటతీరుతో ప్లే ఆఫ్స్ కు చేరిన పంజాబ్.. ఇలా చెత్త ఆటతీరుతో క్వాలిఫయర్ 1లో ఓడిపోవడం ఆ జట్టు అభిమానులను బాధిస్తోంది. మరోవైపు సునాయసంగా క్వాలిఫయర్ 1ను క్లియర్ చేసి, నాలుగో సారి ఫైనల్ కు చేరిన ఆర్సీబీని చూసి, ఆ జట్టు అభిమానులు ఫుల్ పార్టీ మూడ్ లోకి వెళ్లి పోయారు.

## ఆర్సీబీ మ్యాచ్ లో ఓ యువతి విచిత్రమైన ప్లకార్డ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొమ్మిదేళ్ల తర్వాత ఐపీఎల్ ఫైనల్‌కు అర్హత సాధించింది. గురువారం పంజాబ్‌తో ముల్లాన్‌పుర్ వేదికగా జరిగిన క్వాలిఫయర్- 1 మ్యాచ్‌లో ఆర్సీబీ 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఇక ఫైనల్‌లోనూ ఇదే జోరు ప్రదర్శించి తొలి టైటిల్ సాధించాలని ఆర్సీబీ అభిమానులు ఆశిస్తున్నారు.ఇదిలా ఉంటే, క్వాలిఫయర్ మ్యాచ్ జరిగింది




ముల్లాన్‌పుర్‌లోనైనా స్టేడియమంతా ఆర్సీబీ అభిమానులతో నిండిపోయింది. అది తటస్థ వేదికైనప్పటికీ, మ్యాచ్ జరుగుతున్నంతసేపూ ఆర్సీబీ హోం గ్రౌండ్‌లా అనిపించింది. ఈ క్రమంలోనే మ్యాచ్ చూడడానికి స్టేడియానికి వచ్చిన ఓ యువతి విచిత్రమైన ప్లకార్డ్‌తో కెమెరా కంట చిక్కింది. 'ఒకవేళ ఫైనల్‌లో ఆర్సీబీ గెలవకపోతే, నేను నా భర్తకు విడాకులు ఇస్తాను' అని దానిపై రాసి ఉంది. ఇది చూసి నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'డివోర్స్ ఇవ్వడానికి రెడీగా ఉండు', 'ఆమె భర్త అదృష్టవంతుడు' అని నెటిజన్లు ఫన్నీగా కామెంట్ చేస్తున్నారు.మరోవైపు, ఆర్సీబీ ఫ్యాన్స్ 'ఈసాల కప్ నమ్‌దే' అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. తమ అభిమాన జట్టు ఈసారి పక్కా ఛాంపియన్‌గా నిలుస్తుందంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 17ఏళ్ల నిరీక్షణకు ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఫుల్‌స్టాప్ పడడం ఖాయమని కామెంట్లు చేస్తున్నారు.కాగా, జూన్ 03న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇప్పటికే ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకోగా, ఇంకో స్థానం కోసం పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ పోటీ పడుతున్నాయి. ఇందులో గుజరాత్-ముంబయి శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్నాయి. ఇందులో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ -2లో పంజాబ్‌తో తలపడాల్సి ఉంటుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# తుడురుమ్..

## క్రైమ్ థ్రిల్లర్ మూవీ

## మోహన్‌లాల్ నటనకు పరాకాష్ట

ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్ పంచే చిత్రాల్లో క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటివాటిలో తాజాసెన్సేషన్ 'తుడరుమ్'. కేవలం రూ.28 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ఇప్పటివరకూ దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలుచేసింది. కుమారుడు ఏమయ్యాడు? అన్నది తెరపై చూడాల్సిందే! మలయాళ చిత్ర పరిశ్రమ ప్రయోగాలకు పెట్టింది పేరు. అగ్ర కథానాయకుడు నటిస్తే ఒకలా.. కొత్త హీరో నటిస్తే మరోలా లెక్కలు వేసుకుని తీసే సినిమాలు తక్కువ. ఇందుకు 65ఏళ్ల ఏదో కుట్ర చేస్తున్నారని ప్రేక్షకుడికి ఇట్టే అర్థమైపోతుంది. అయితే, అదేంటి? వాళ్ల బెంజ్‌ను ఎందుకు పావుగా వాడుకుంటున్నారన్న విషయాలను మాత్రం చాలా తెలివిగా, ఆద్యంతం అలరించేలా ఆ సన్నివేశాలను తీర్చిదిద్దాడు



తాజాగా జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది.

షణ్ముగం అలియాస్ బెంజ్ (మోహన్‌లాల్) ట్యాక్సీ డ్రైవర్. భార్య లలిత (శోభ), ఇద్దరు పిల్లలతో ఆనందంగా జీవిస్తుంటాడు. గంజాయి కేసులో షణ్ముగం కారును పోలీసులు సీజ్ చేస్తారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కారు ఇచ్చేందుకు ఎస్ఐ బెన్నీ (బిను పప్పు) అస్సలు ఒప్పుకోడు. అయితే, సీఐ జార్జ్ (ప్రకాశ్ ) మాత్రం బెంజ్ అడగ్గానే కారు తాళాలు ఇచ్చేస్తాడు. అయితే, తమని అడవిలో జరిగే ఓ జాతరకు తీసుకెళ్లమని అడుగుతాడు. అక్కడికి వెళ్లాక బెంజ్‌కు ఓ ఊహించని పరిస్థితి ఎదురవుతుంది. ఎలాగో దానినుంచి బయటపడి ఇంటికి తిరిగొచ్చేసరికి కొడుకు కనిపించకుండా పోతాడు. దీంతో షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కనపడకుండా పోయిన తన కుమారుడిని వెతికే క్రమంలో విస్తుపోయే విషయాలు బయటకొస్తాయి. అటు- పోలీసులను, ఇటు- బెంజ్‌ను విస్మయానికి గురిచేసిన విషయాలేంటి? అసలు బెంజ్ మోహన్‌లాల్ మినహాయింపు ఏమీ కాదు. ఒకసారి ఎలివేషన్స్‌తో కూడిన'ఎల్2: ఎంపురాన్'లో మాస్ హీరోగా కనిపిస్తే, ఆ వెంటనే 'తుడరుమ్'లాంటి ఇద్దరు పిల్లలున్న కథలోనూ ఒదిగిపోయి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతారు. దర్శకుడు తరుణ్ మూర్తి ఎంచుకున్న ఈ కథ రొటీన్ క్రై-మ్ థ్రిల్లరే అయినా, చివరివరకూ ప్రేక్షకుడికి ఉత్కంఠ పంచడంలో విజయం సాధించారు. అదే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకునేలా చేసింది.

ఆరంభ సన్నివేశాల్లోనే ట్యాక్సీ డ్రైవర్‌గా బెంజ్ జీవితం, అతడి కుటుంబం, స్నేహితులు ఇలా ప్రతి పాత్రను పరిచయం చేసుకుంటూ వెళ్లారు. బెంజ్ ప్రపంచాన్ని ప్రేక్షకుడికి చూపించటానికి కాస్త సమయం తీసుకున్నారనిపిస్తుంది. ఎప్పుడైతే బెంజ్ కారును పోలీసులు సీజ్ చేస్తారో అప్పటినుంచి కథలో అసలైన డ్రామా మొదలవుతుంది.

సీజ్ చేసిన కారును ఎస్పై బెన్నీ ఇవ్వననడం, ఆ మరుసటిరోజే వచ్చి అడగ్గానే సీఐ జార్జ్ కారును ఇచ్చేయడం చూస్తే, పోలీసులు దర్శకుడు. తన కుమారుడు కనిపించకుండా పోవడానికి పోలీసులే కారణమని తెలుసుకున్న తర్వాత కథ మొత్తం ఒకవైపు థ్రిల్ పంచుతూనే మరోవైపు యాక్షన్ మోడ్‌లోకి మారిపోతుంది. ద్వితీయార్థంలో కథకు సంబంధించి ఒక్కొక్కటిగా చిక్కుముడిని విప్పుకొంటూ తెరపై ఆవిష్కరించిన విధానం మెప్పిస్తుంది. కనిపించకుండా పోయిన కొడుకు కోసం ఓ తండ్రి పడే ఆవేదనను, పోలీసులపై తన ఆవేశాన్ని చాలా సన్నివేశాల్లో కంటితోనే పలికించారు. బాధ, కోపం, వేదన ఇలా అన్ని ఎమోషన్స్‌ను ఆ పాత్రలో పలికించారు. కేవలం మోహన్‌లాల్‌లాంటి నటుడు మాత్రమే ఇలాంటి పాత్రలు చేయగలడని మరోసారి నిరూపించారు. షణ్ముగం భార్య లలిత పాత్రలో శోభన మెప్పించారు. ముఖ్యంగా ప్రకాశ్‌వర్మ నవ్వుతూనే క్రూరత్వం ప్రదర్శించే తీరు చూస్తే, అతడు కనిపిస్తే ప్రేక్షకుడికే కొట్టాలనిపిస్తుంది. సాంకేతికంగా సినిమా బాగుంది. ఒ. 'తుడరుమ్' అంటే ఇది కొనసాగుతుంది అని అర్థం..

## మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

### కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ-రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.







## ముగ్గురు హీరోల భైరవం

### తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు- శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు-కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు-కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది.సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ప్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంట్టంల్గ÷నర్ ని ఇవ్వగలిగాడు.

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు.. :జ్యూరీ చైర్మన్ మురళీమోహన్


తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.



## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు..

### అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.






## తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్

స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి.అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.

## ఘనంగా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' కొత్త బ్యానర్ లోగో ఆవిష్కరణ

ప్రస్తుతం టాలీవుడ్ ప్రపంచ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే అందరి దృష్టి పడుతోంది.

ఇలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ కొత్త ప్రొడక్షన్ కంపెనీ వచ్చింది. 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' అంటూ ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ రాబోతోంది. గురువారం నాడు ఈ కొత్త బ్యానర్ లోగోని లాంచ్ చేశారు. అనంతరం 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్ అధినేత జేజే మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే..

'టాలీవుడ్‌లోకి నిర్మాతగా వస్తుండటం ఆనందంగా ఉంది. మా లాంటి కొత్త వారిని టాలీవుడ్ ఎంతో ఘనంగా స్వాగతిస్తోంది. ఇక్కడి పెద్దలు మాకు ఎంతో గైడెన్స్ ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మా సంస్థను రిజిస్టర్ చేశాం. మాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కూడా సహకారం లభించింది. మా సంస్థ లోగోను నేడు ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. మా సంస్థ లోగోలో చూపించినట్టుగా ఆ వెలుగుని అంతటా పంచాలని ఆశిస్తున్నాం. పరిశ్రమలో పరస్పర సహకారం, ఎదుగుదల అనే కాన్సెప్ట్‌తో ఆ లోగోను డిజైన్ చేయించాం. ఇక్కడ మేం కొత్త వారిని ఎంకరేజ్ చేయడానికి, కొత్త కథల్ని తెరపైకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తాం. మా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్‌పై త్వరలో ఒక భారీ సినిమా ప్రారంభం కానుంది. భవిష్యత్తులో ఎన్నో మంచి చిత్రాలను నిర్మించాలన్నదే మా లక్ష్యం' అని తెలిపారు.

## గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

### 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.


2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి

రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటో

మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో

ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.




ఆరు ప్రత్యేక అవార్డులివే..

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి - చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756